కర్నూలు । నంద్యాల
వార్త
28 సెప్టెంబర్ 2025 ఆదివారం పేజీలు 4

# కాత్యాయని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన భ్రమరాంబికాదేవి

**శ్రీశైలం, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:** శ్రీశైలంలో దసరా మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. అరవరోజులో భాగంగా శనివారం కాత్యాయని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారి ఆలయ ప్రాంగణం బయట ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై అలంకారంలో అమ్మవారికి పలురకాల పూలతో అలంకరించి బిల్వాదళాలతో శాస్త్రోక్తంగా ఆలయ అర్చకులు,



వేదపండితులు వేదమంత్రాలతో మంగళవాయిద్యాల నడుమ సుగంధ ద్రవ్యాలతో ధూపదీప నైవేద్యాలతో పూజించి మంగళహారతులిచ్చారు. శ్రీభ్రమ రాంబికాదేవి కాత్యాయని అలంకారంలో అలానే మల్లి ఖార్జునస్వామి అమ్మవారు హంసవాహనంపై ఆశీనులనుచేసి ప్రత్యేక పూజలు చేసి కరూ ్ప రహారతులిచ్చారు. అకాలవర్షం కారణంగా స్వామివారి పుష్పపల్లకీసేవ గ్రామోత్స వం దేవస్థానం ఈవో ఎం శ్రీనివాసరావు నిలుపుదల చేసినట్లు ప్రకటించారు. గ్రామోత ్స వం నిలుపుదల కావ డంతో ఆలయంలోనే అనం తరం వైభవంగా సాంప్రదాయ నృత్య నాట్యం ప్రదర్శించారు. ఈపూజా కైంకర్యాల కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీనివాసరావు దంపతులు అధికారులు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.



## ఈవీయంలగోదాములను పర్యవేక్షించిన కలెక్టరు

నంద్యాల, సెప్టెంబరు 27, ప్రభాతవార్తప్రతినిధి :



బారత ఎన్నికలసంఘం అదేశాల మేరకు త్రైమాసిక తనికీల్లో బాగంగా నంద్యాల జిల్లా కలెక్టరు జి.రాజకుమారి శనివారము టెక్కెలోని మార్కెట్ యార్డులోని ఈవీయంలను భద్రపరచిన గోదాములను ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. ఈ సందర్బముగా గుర్తింపు పొందిన రాజకీయల పార్టిల ప్రతినిదులు హాజరయ్యారు. గోదాముల వద్ద వేసిన సీళ్లను కలెక్టరు వాఇర సమక్షంలో పరిశీలించగా ఈవీయంల భద్రతా ప్రమాణాలు రక్షణ చర్యలు సక్రమంగా ఉన్నాయో లేదో అమె సమీక్షించారు అనంతరము పర్యవేక్షణ రిజిస్టరులో సంతకరము చేసి తనికీలను అదికారికముగా నమోదు చేశారు. ఈవీయంలగోదాములు వద్ద విదులు నిర్వమిస్తున్న పోలీసు గార్డులు ఎప్పసటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఎలాంటి నిర్లక్ష్యం జరుగకుండా పటిష్ట భద్రతా చర్యలు తీసుకోవాలని కలెక్టరు అదేశాలు జారీ చేశారు. ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల ప్రకరాము భద్రతా కొనసాగించాలన సంబందిత అదికారులు అమె ప్రత్యేకంగా అదేశించారు. ఈకార్యక్రమయంలో డిఆర్ఓ రామునాయక్ అర్డిఓ విశ్వనాదు, తహశీలుదారు సత్యశ్రీనివాసులు, ఎలక్షన్ డిటి మనోహర్ రాజకీయ పార్టిలతరుపున కాంగ్రెస్ నుండవి రియాజ్బాసా, వైసిపి నుండి సాయిరాంరెడ్డి టిడిపి నుండి శివరామిరెడ్డి సిపియం నుండి నరసింహులు,బిజేపి నుండి కసెటి చంద్రశేఖరు. హాజారైయారు.

# వైసిపి పార్టీలో మూడుముక్కల ఆట.. రాజకీయం..!?

: ముగ్గురు నేతలతో నియోజకవర్గంలో రాజకీయ వ్యూహం..
: శ్రీశైలం నియోజకవర్గంలో ఒక యువనాయకుడు రాజకీయానికి పెద్దపీఠ.
: ఎవరికి వారే రాజకీయంలో క్యాడర్ కోసం పాకులాట
: మాజీ ముఖ్యమంత్రి హోదాలో రాజకీయ చదరంగం..!
: ప్రజలకు కనిపించని తెరవెనుక ఉన్న ఆ నాయకుడు ఎవరు..!?



**ఆత్మకూరు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:** శ్రీశైలం నియోజకవర్గంలో క్యాడర్ కాపాడుకనే విదంగా వైసిపి పార్టీలో మూడు ముక్కల ఆట రాజకీయం కొనసాగుతుందని నియోజకవర్గ ప్రజలు మేదావులు, విశ్లేషకులు, చర్చించుకుంటున్నారు. ముగ్గురు నేతలతో నియోజకవర్గంలో రాజకీయ వ్యూహం ఏమిటి అనేది ఎవరికి అంతుచిక్కడం లేదు. ఎవరికి వారే రాజకీయంలో క్యాడర్ కాపాడుకునేందుకు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి హోదాలో రాజకీయ చదరంగం కొనసాగిస్తున్న నేపధ్యంలో నియోజకవర్గ ప్రజలకు కనిపించని తెరవెనుక ఉన్న ఆ యువ నాయకుడు ఎవరు వైసిపి పార్టీ కీలక రాజకీయాలలో రాష్ట్ర వ్యాప్తంగా చక్రం తిప్పుతున్న నేత ఎవరు అనే విషయం చర్చనీయాంశంగా మారింది. గత 3నెలల క్రితం మాజీ ముఖ్యమంత్రి పొరుగు నియోజకవర్గంలోని ఓ యువ నాయకుడిని ఈ సారి జరిగే ఎన్నికల్లో అసెంబ్లీ అభ్యర్థిగానిలబెట్టి ఆ యువ నాయకుడికి పెద్దపీఠ వేసే విదంగా రాజకీయ చర్చలు కొనసాగుతున్నాయి. మరోవైపు రాష్ట్ర స్థాయిలో రాజకీయంగా కీలకమైన పదవిలో ఉంటూ నియోజకవర్గ స్థాయిలో తన క్యాడర్ను కాపాడుకుంటూ రాబోయో ఎన్నికల్లో ఈసారి ఎంఎల్ఏ పీఠం దకి ్కంచుకోవాలనే లక్ష్యంతో నియోజకవర్గ నాయకుడు వైసిపి పార్టీలో తనదైన శైలిలో రాజకీయాలు కొనసాగిస్తున్నారు. ఈ నేపధ్యంలోనే వైసిపి పార్టీకి చెందిన మరో పేరుమోసిన నాయకుడు నియోజకవర్గ ప్రజలకు అండగా నిలిచి ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ నియోజకవర్గ స్థాయిలో ప్రజలకు అండగా ఉండి తనకు అంటూ రాష్ట్ర వ్యాప్తంగా ఒక బ్రాండ్ పేరు ఉన్నప్పటికి వైసిపి పార్టీలో కీలకమైన రాజకీయాలు కొనసాగిస్తున్నారు. ఇదే తరహాలోనే పొరుగు నియోజకవర్గానికి చెందిన కీలక యువనాయకుడు రాష్ట్ర వ్యాప్తంగా వైసిపి పార్టీలో రాజకీయ చక్రం తిప్పిన విషయం అందరికి తెలిసిందే. తెరపైన ఇద్దరు నేతలు ప్రజలో కనిపిస్తున్నప్పటికి తెర వెనుకాలో ఆ యువనాకుడి రాజకీయ వ్యూహం నియోజకవర్గంలో ఎలా ఉంది అనేది ఆ పార్టీ నేతలకు అంతు చిక్కడం లేదు. ఒకవేళ ఆ యువనాయకుడికి నియోజకవర్గంలో వైసిపి పార్టీలో పెద్దపీఠ వేస్తే నమ్ముకున్న ఆ ఇద్దరి నేతలు పరిస్థితి ఏమి అనేది తెలియడం లేదు. ప్రస్తుతం వైసిపి పార్టీలో జరుగుతున్న నియోజకవర్గ రాజకీయంలో వైసిపి పార్టీలో ముడు ముక్కల ఆట రాజకీయం కొనసాగుతుండడం పార్టీ క్యాడర్ చిన్న బిన్నం కావడం ఎవరు రాజకీయం వారుచేయడంతో మళ్లీ ఆ పార్టీ ఓటమి పాలు అవుతుందా లేక మూడు ముక్కల ఆట రాజకీయంలో వైసిపి టికెట్ కోసం పోటాపోటీ ముగ్గురి నేతలో జరుగుతుందా అనే విషయం ఇప్పటి నుంచే వేచి చూద్దాం.

## అన్నపూర్ణాదేవిగా దర్శనమిచ్చిన కన్యకాపరమేశ్వరిదేవి

రుద్రవరం, సెప్టెంబరు 27, ప్రభాతవార్త :



రుద్రవరంలోని వాసవీ కన్యకాపరమేశ్వరిదేవి ఆలయంలో దసరా నవరాత్రుల్లో భాగంగా ఆరవరోజున శనివారం అమ్మవారు అన్నపూర్ణాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారిని రకరకాలపుష్పమాలలతో అద్భుతంగా అలంకరించారు. అన్నపూర్ణాదేవి అంటే ఆహారాన్ని ప్రసాదించే దేవత. ఈదేవి శివుని భార్య అయిన పార్వతియొక్క అవతారం. అన్నపూర్ణాదేవి తన భక్తుల ఆకలిని తీర్చి వారికి సంపూర్ణపోషణను, సమృద్దిని ప్రసాదిస్తుందని, తద్వారా లోకంలో క్షామం(కరువు) లేకుండ చేస్తుందని భక్తుల నమ్మకం. అమ్మవారిని ఈ రూపంలో దర్శిస్తే ధ్యానసమృద్ధి కలుగుతుందని భక్తుల విశ్వాసం. ఆరవరోజు కార్యక్రమాలను పూజారులు రామడుగకౌశివిశ్వనాథశర్మ, శేషఫణిశర్మ, వారణాసిగోపిశర్మల ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆరవరోజు ఉభయ దారులుగా లింగంరాధాకృష్ణమూర్తి, వెంకటరంగ నాయకులు, శ్రీనివాసులు, రమేష్ బాబు, లింగంశ్రీనివాసరావు కుటుంబ సభ్యులు వ్యవ హరించారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చోళవేటిసూర్యనారాయణ, కోశాధికారి పెరుమాళ్ల నరసింహయ్య, కార్యదర్శి పాలూరు సుబ్రమణ్యం, కమిటీ సభ్యులు, యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు. పరిసరప్రాంతాల నుంచి ఆర్యవైశ్యులు తరలివచ్చి అన్నపూర్ణాదేవిగా కొలువైన అమ్మవారిని దర్శించారు. భక్తులందరికీ దేవస్థానం వారు అన్నప్రసాద వితరణ చేశారు.

## రహదారుల మీద.. ఉధృతంగా ప్రవహించిన వరద నీరు

: వాగుల వద్ద పోలీసు బందోబస్తు
: ఇతర మార్గాల నుండి ట్రాపిక్ను మళ్లిన పోలీసులు
: ఇళ్లలోకి చేరినవర్షపు నీరు : పరిశీలించిన నంద్యాల రూరల్ తహశీలుదారు

నంద్యాల, సెప్టెంబరు 27,ప్రభాతవార్తప్రతినిధి :



బంగాళాఖాతము ఏర్పడిన వాయుగుండము తుఫాన్గా మారీ గత రెండు రోజులుగా నంద్యాల జిల్లా వ్యాప్తంగా వర్షాలు దంచి కొట్టుతున్నాయి. రెండు రోజులుగా ఎడతెరపి లేకుండా వర్షాలుయకుండ పోత కురుస్తుండముతో వాగు వంకాలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో కుండ పోతగా వర్షకు కురుస్తునే ఉంది దీనితో జనజీవనము స్థంబించి పోయింది రాక పోకలకు పూర్తిగా అంతరాయము కలిగింది. ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యాప్తంగా పూర్తిగా రాకపోకలు స్థబించాయి నంద్యాల మండల పరిదిలోని పెద్దకొట్టాలలోని బిసి కాలనీలోకి వరద నీరు చేరి ఇళ్లకి వరదనీరు చేరుకుంది. దీనితో నంద్యాల రూరల్ తహశీలుదారు వాణి వర్షములోనే పరిశీలించారు. అలాగే శుక్రవారము రాత్రి నుండి అమె కుందూ వెంట గస్తీ తిరుగుతునే ఉన్నాయివర్షము దెబ్బకు కుందూ ఉధృతంగా ప్రవహించడముతో కలెక్టరు రాపకుమారి, జిల్లా యస్పి సునీల్షేరానా ప్రజలను అప్రమత్తం చేయాలని అదేవాలు ఇవ్వడముతోఇటు పోలీసుటు, అటు రెవెన్యుసిబ్బంది శుక్రవారము రాత్రి నుండి అప్రమత్తం అయ్యారు. అందులో బాగంగా అత్మకూరు పోలీసులు రాత్రిన నుండి గస్తీ తిరుగునే ఉన్నారు, శనివారము ఉదయం కుండపోత వర్షంలో కూడా వారు జాతీయ రహదారి వెంట ఉన్న వాగుల వద్ద ఉండి వాహనాలను దారి మళ్లించారు. ఇక నంద్యాల మున్సుపల్ లోతట్టు కాలనీలోకి వర్షపు నీరు చేరి ప్రజలు నానా అవస్థలు పడుతునే ఉన్నాయి. ఇక జిల్లాలో సాగు చేసిన పంటలకు బారీగా నష్టము వాటిల్లింది. రెండు నెలుగా విరామం లేకుండా రోజు మార్చి రోజు వర్షలు కురుస్తుండముతో రైతులు రబీ కోసం ఉంచి పొలాలు పూర్తిగ బీళ్లగా మారాయి.



## భూముల్లో కార్బన్ కంటెంట్ శాతాన్ని పెంచే పద్దతులపై దృష్టి సారించాలి

–జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి

**నంద్యాల, సెప్టెంబరు 27, ప్రభాతవార్త ప్రతినిధి :** జిల్లాలోని భూముల్లో కార్బన్ కంటెంట్శాతం పెంపుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అన్నారు. శనివారం కలెక్టర్చాంబర్లో భూముల్లో కార్బన్ కంటెంట్ శాతాన్ని పెంచే అంశంపై నాబార్డు, డ్వామా పిడి, సంబంధిత అధికారులతో కలెక్టర్ చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రముఖ్యమంత్రి ఇటీవల నిర్వహించిన కలెక్టర్ల సదస్సులో భూముల్లో కార్బన్శాతం పెంపుపై చర్యలు తీసుకోవాలని స్పష్టమైన సూచనలు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రస్తుతం జిల్లాలో భూముల్లో సగటు కార్బన్ కంటెంట్ 0.3శాతం మాత్రమే ఉందని, దీన్ని కనీసం 0.75శాతానికి పెంచేలా ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని ఆమె సూచించారు. కార్బన్కంటెంట్ పెంపు కోసం సేంద్రీయ వ్యవసాయపద్ధతులు, పంటలమార్పిడి, సంవత్సరంలో 365రోజుల పాటు పంటలసాగు, పంట అవశేషాలనుభూమిలో కలపడం వంటి చర్యలు చేపట్టాలని సూచించారు. బయోచర్(బొగ్గుపొడి)వాడకం భూమి నాణ్యతను మెరుపరుస్తుందని పేర్కొన్నారు. రైతుల పొలాల్లో టిష్యూ వెదురు కలపను విస్తృతంగాపెండం ద్వారా బయోచర్ తయారీకి అవసరమైన ముడిపదార్థం సులభంగా లభిస్తుందని, దీనివల్ల భూముల్లో కార్బన్శాతం పెరగడమే కాకుండ రైతులకు అదనపు ఆదాయం లభిస్తుందని తెలిపారు. నాబార్డు డిడి కార్తీకేయ మాట్లాడుతూ వెదురు కలప పెంపునకు అనువైన భూములను గుర్తించి ప్రణాళిక సిద్ధం చేసే దిశగాఇప్పటికే పరిశీలనలు జరుగుతున్నాయని కలెక్టర్కు వివరించారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ సంబంధిత వ్యవసాయ అనుబంధరంగశాఖలతో సమన్వయం చేసుకుని తగిన చర్యలుచేపట్టాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో భూమినాణ్యతను పెంచడం, సుస్థిర వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం, రైతులకు ఆర్థికలాభాలు కలిగించడం వంటి అంశాల్లో సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్దం చేసి త్వరితగతిన అమలుచేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. నాబర్ డిడిఎం కార్తీకేయం, డ్వామా పిడిసూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



## భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండండి

: ఆత్మకూరు పోలీసు సబ్డివిజన్లో ప్రజా సేవలో డిఎస్పీ
: పోలీసు సిబ్బందితో ఎప్పటికప్పుడు పర్యవేక్షన
: జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ ఆదేశాలతో చర్యలు
: ఉప్పొంగిన వాగులు, చెరువులు
: ప్రజలకు ఏ ఆపద వచ్చిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వండి



**ఆత్మకూరు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త :** గత 3 రోజుల నుంచి రెండు తెలుగు రాష్ట్రాలలో భారీ వర్షాలు పడుతున్న నేపధ్యంలో ఆత్మకూరు పోలీసు సబ్ డివిజన్ పరిధిలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆత్మకూరు పోలీసు సబ్ డివిజనల్ అధికారి ఆర్.రామాంజి నాయక్ తెలిపారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ ఆత్మకూరు సబ్ డివిజన్ పరిధిలో పోలీసు సిబ్బందితో ఎప్పటికప్పుడు తక్షణ చర్యలు చేపట్టే విదంగా ప్రజలకు పోలీసు సేవలు విస్తృతంగా కొనసాగిస్తున్నామని అన్నారు. నంద్యాల జిల్లా ఎస్పీ సునిల్ షెరాన్ ఆదేశాలతో ప్రజలకు పోలీసు సేవలు అందించే విదంగా ముందుకు వెళ్తున్నామని వివరించారు. భారీ వర్షాలతో వాగులు, చెరువులు ఉప్పొంగి రాకపోకలకు ఇబ్బందిగా ఉన్న ప్రదేశాలను గుర్తించి పోలీసు సిబ్బందితో దారి మళ్లింపు చర్యలు చేపట్టామని తెలియజేశారు. భారీ వర్షాలతో సబ్ డివిజన్ పరిధిలో నదులు, వంకలు, చెరువుల వద్ద ప్రత్యేక సిబ్బందిని నియమించామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో పరివాహాక ప్రాంతాలు లోతట్టు వరదలో నిలిచిన ప్రజలకు అప్రమత్తం చేసి పోలీసు సేవలు అందిస్తున్నామని అన్నారు. అవసరమైన ప్రాంతాలలో సహాయక శిభిరాలు, పునరవాస కేంద్రాలు గుర్తించి సహాయక చర్యలు చేపట్టామన్నారు. కృష్ణనది తీరం వెంటా పోలీసులు, రెవెన్యూ అధికారులు ఆయా ప్రాంతాలను ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాలకు, తుపాన్ సెంటర్లకు వెళ్లాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాలోని పలు ప్రాంతాలలో ఈదురు గాలులకు రోడ్లపై విరిగిన పడిన చెట్లను వెంటనే తొలగించడం, ట్రాఫిక్ అంతరాయం కలగకుండా, ముంపు ్ప ప్రాంత ప్రజలను అప్రమత్తం చేసి సురక్షిత ప్రాంతాలకు తరలిస్తూ వాగులు, వంకలు నిండిన గ్రామాలలో సహాయక చర్యలు చేపట్టామన్నారు. ఉధృతంగా ప్రవహించే నది పరివాహాక ప్రాంతాలలో ముమ్మరంగా పోలీసుల గస్తీ నిర్వహించి ప్రయాణించేందుకు అనువుకానీ మార్గాలలో నీటమునిగిన రహదారుల వద్ద పోలీసులను నియమించి రహదారులను మూసివేసే విదంగా మరో మార్గాల ద్వారా వాహనాలు వెళ్ ్లందుకు ఆదేశించడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో అధికంగా పడుతున్న వర్షాల నేపథ్యంలో భవనాశి వాగు ఉప్పొంగడంతో ఆత్మకూరు, కొత్తపల్లి, మండలాల ప్రజలకు రాకపోకలు నిలిచి పోయాయి. శివపురం సమీపంలో ఎద్దులేరు వాగు ఉప్పొంగడంతో రాకపోకలు నిలిచాయి. వీటితో పాటు పాములపాడు, ఇస్కాల, జూపాడుబంగ్లా మండలం పారుమంచాలతో పాటు పలు గ్రామీణ ప్రాంతాలలో భారీ వర్షాలతో వాగులు, నదులు ఉప్పొంగి ప్రయాణికులకు, వాహనదారులకు అంతరాయం లేకుండా డిఎస్పీ రామాంజి నాయక్ పోలీసు సిబ్బందితో ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఏవైన సమస్యలుంటే వెంటనే డిఎస్పీకి సమాచారం అందించే విదంగా గ్రామీణ ప్రాంత ప్రజలు ముందుకు రావాలని కోరారు.

## అపార్ ఐడి ప్రక్రియను వేగవంతం చేయండి

– జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి



**నంద్యాల, సెప్టెంబరు 27, ప్రభాతవార్త ప్రతినిధి :** జిల్లాలో పెండింగ్లో ఉన్న విద్యార్థుల అపార్ ఐడి(ఆటోమేటేడ్ పర్మనెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ)ప్రక్రియను 15రోజుల్లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత విద్యాశాఖాధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ చాంబర్లో అపార్ ఐడి ప్రగతిపై సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ విద్యావిధానంలో భాగంగా విద్యార్థుల విద్యాపురోగతిని ట్రాక్ చేయడానికి అపార్ ఐడి కీలకసాధనమని, దీనివల్ల విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను సమర్థవంతంగా పర్యవేక్షించవచ్చునని తెలిపారు. 138 ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల్లో ఇంటర్మీడియట్ చదువుతున్న 16,102 మంది విద్యార్థులల్లో 11,301 మందికి అపార్ ఐడి పూర్తయిందని, ఇంకా 4,801మంది విద్యార్థుల ఐడిలు పెండింగ్లో ఉన్నాయన్నారు. పదవతరగతి సర్టిఫికెట్లోని పేరు, పుట్టినతేదీ, ఆధార్లోని పేరు, డేటాఫ్బర్త్, తల్లితండ్రి పేర్లు సమానంగాఉంటేనే అపార్ ఐడి జనరేట్ అవుతుందన్నారు. ఇందుకోసం సమీప ఆధార్ కేంద్రానికి వెళ్లి రూ.50 రుసుము చెల్లించి అపార్ ఐడి జెనరేట్ చేయించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఆధార్ అప్డేట్ గాని పిల్లల చేత సంబంధిత కళాశాలల ప్రిన్సిపాల్లచే ఆధార్ జనరేట్ చేయించుకుని అపార్ ఐడి రిజిస్ట్రేషన్ చేయించేలా ఆదేశాలు జారీ చేయాలని డివిఈఓ, డిఇఓలకు కలెక్టర్ సూచించారు. అలాగే 1962 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న 3,30,136 మందికి విద్యార్థులలతో 2,72,193మందికి అపార్ ఐడి పూర్తి అయిందన్నారు. మిగిలిన 57,942మదికి అపార్ ఐడిలు పూర్తి చేయాల్సి ఉందన్నారు. అదేవిధంగా అంగన్వాడీ కేంద్రాల్లో 40,798మంది చిన్నారులల్లో 24,936మందికి అపార్ ఐడిపూర్తి కాగా ఇంకా 15,894 మందికి ఐడిలుపూర్తి చేయాల్సి ఉందని తెలిపారు. పెండింగ్లో ఉన్న మొత్తం 86,679 అపార్ ఐడి రిజిస్ట్రేషన్లను వేగవంతంగా పూర్తి చేసేందుకు డిఇఓ, డివిఈఓ, ఐసిడిఎస్ పిడిలు పూర్తి స్థాయిలో దృష్టి సారించి ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. బర్త్ సరిఫికెట్లేని పక్షంలో సంబంధిత ఆర్డిఓల దగ్గర లేట్ బర్త్ రిజిస్ట్రేషన్ దరఖాస్తు చేసుకుని బర్త్ సర్టిఫికెట్ పొంది ఆధార్ కార్డు జనరేట్ చేయించుకుని అపార్ ఐడి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో డిఇఓ జనార్ధనరెడ్డి డివిఈఓ శంకరనాయక్, ఐసిడిఎస్ పిడి లీలావతి, జిఎస్డి డబ్ల్యు ఎస్ కో ఆర్డినేటర్ కాదర్బాష, పాల్గొన్నారు.

## శ్రీశైలంలో డ్రోన్ ఎగరేస్తున్న ఇద్దరి వ్యక్తులను అరెస్టుచేసిన పోలీసులు

**శ్రీశైలం, సెప్టెంబర్27, ప్రభాతవార్త:** శ్రీశైలం శివాజీ స్ఫూర్తి కేంద్రం నుండి డ్రోన్ ఎగరేస్తు శ్రీశైలం ఆలయాన్ని చిత్రికరించిన నెలూ ్లరు జిల్లాకు చెందిన వ్యక్తులు పక్కాసమాచారం సిఎస్ఓ శ్రీనివాసరావు సెక్యూరిటి సిబ్బంది వారిని పట్టుకొని వన్టౌన్ పోలీస్స్టేషన్లో అప్పగించారు. వారు చిత్రికరించిన డేటా డిలిట్చేయంచి వారిపై ఎఫ్ఐఆర్ పోలీసులు నమోదుచేశారు. గతంలో కూడ వీరే డ్రోన్ ఎగరేసినట్లు అనుమానాలు. పూర్తి సమాచారం కోసం వారిని పోలీసులు విచారిస్తున్నారు.



# కుండ పోతువర్షం

- మండలంలో 8000 ఎకరాలలో పంట నష్టం - పొంగిన వాగులు వంకలు - గంజహళ్లి అంగన్‌వాడీ,ప్రభుత్వ పాఠశాలలోకి చేరిన వరద నీరు - గోనెగండ్ల మండలంలో 83.6 ఎంఎం వర్షం నమోదు



**గోనెగండ్ల, సెప్టెంబరు 27, ప్రభాతవార్త :** గోనెగండ్ల మండలంలో శుక్రవారం తెల్లవారుజాము నుంచి శనివారం ఉదయం వరకు కుండ పోత వర్షం కురిసింది. గంజహళ్లి, బైలుప్పల, గోనెగండ్ల, గాజులదిన్నె, కులుమాల,ఐరన్‌బండ తదితర గ్రామాలకు చెందిన పంటపొలాలలో వర్షం నీరు నిలిచింది.కేవలం బైలుప్పల,గంజహళ్లి గ్రామాల మధ్యనే దాదాపు 2500 ఎకరాల పత్తి పొలాలలో వర్షం నీరు నిలవడంతో లక్షల ఆస్థి నష్టం జరిగింది.శుక్రవారం నుంచి శనివారం తెల్లవారుజాము వరకు గోనెగండ్లలో ఎడతెరపు లేకుండా 83.6ఎంఎం వర్షం కురిసింది.దీంతో పత్తి,వేరుశనగ పంటలు దెబ్బతిన్నాయి.మండల వ్యాప్తంగా దాదాపు 8000 ఎకరాల్లో పంటనష్టం జరిగినట్లు తెలుస్తుంది.దీంతో గాజులదిన్నె, ఐరన్‌బండ, ఎన్నెకండ్ల, గోనెగండ్ల, ఆలువాల, కులుమాల గ్రామాల్లో పత్తి సాగు చేసిన పంట పొలాల్లో వర్షపునీరు నిలిచిపోయింది.దీంతో పూత కాయ రాలిపోయే ప్రమాదం ఉందని రైతులు ఆవేధన చెందుతున్నారు. ఈ గ్రామాల్లో చాల మంది రైతులు చేతికి వచ్చిన వేరుశనగ పంటను కోసుకున్నారు.పంటను పొలంలోనే అరబోయడం తో వర్షం కురిసిన కారణంగా వేరుశనగ పంటతో పాటు వేరుశనగ గ్రాసం కూడా వర్షకు తడిసి పోవడంతో నల్లబడి పోయింది. దీంతో గ్రాసం పశువులమేత కూడా పనికి రాదని రైతులు తెలుపుతున్నారు.



**-ఃపొంగి పొర్లిన మల్లెల వంక వాగుః-**

గంజహళ్లి,అగ్రహారం గ్రామాల దగ్గర ఉన్న మల్లెల వంక కుండపోత వర్షంకు పొంగి పొర్లింది.దీంతో అగ్రహారం, బైలుప్పల,తెర్నెకల్లు గ్రామాలకు గంజహళ్లి నుంచి రాక పోకలు నిలిచి పోయయి.గంజహళ్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల,అంగన్‌వాడి కేంద్రాల పరిసర ప్రాంతాల్లోకి వరద నీరు వచ్చి చేరింది.వర్షం నీరు గ్రామంలో చేరిందన్న సమాచారం తెలుసుకున్న తహశీల్దార్ రాజేశ్వరి,ఎంపీడీవో మణిమంజరి నీటి నిలువ ఉన్న ప్రాంతాలలో పర్యటించారు. ప్రజలకు, రైతులకు సూచనలు,సలహాలు అందజేశారు.

## వరద బాధితులకు నేను సైతమంటూ.. ముందుకొచ్చిన విట్టా రమేష్

**ఆదోనిటౌన్, సెప్టెంబరు27, ప్రభాతవార్త;**



రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షానికి ఆదోని పట్టణంలోని కొన్ని కాలనీల్లోకి వరదలు వచ్చి ఇళ్లల్లోకి నీరు చేరుకోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. స్థానిక డీఎస్పీ బంగ్లా సమీపంలో ఉన్న 25వ వార్డులోని కాలనీలో వరదనీరు వచ్చి ఇళ్లల్లోకి చేరుకోవడతో ఆ కాలనీ ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. మానవతా దృక్పథంతో స్పందించిన ప్రముఖ పారిశ్రామికవేత్త విట్టా రమేష్ వరద బాధితులకు శనివారం అన్నదానం ఏర్పాటు చేశారు. అలాగే ఉదయం టిఫిన్, మధ్యాహ్నం, రాత్రి కూడా అన్నదానం పెట్టించారు. కాలనీలో 70 మంది ఇళ్లల్లోకి వరదనీరు రావడంతో వారు ఇబ్బందులు పడుతున్నారు. మూడు పూటలా అన్నదానం చేసి మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా విట్టా రమేష్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి చేతనైనంత సాయం చేసేందుకు తాను ఎల్లప్పుడూ ముందుంటానని తెలిపారు. వరదల కారణంగా చాలామంది ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రతిఒక్కరూ మానవతా దృక్పథంతో ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈయన వెంట మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ ఆదూరి విజయ్‌కృష్ణ, బీజేపీ నాయకులు ఉన్నారు.

## గర్భవతులు బాలింతలు పౌష్టికాహారం సక్రమంగా తీసుకోవాలి

**నందికొట్కూరు,సెప్టెంబరు 27,ప్రభాతవార్త:** అంగన్వాడీ కేంద్రాల ద్వారా తీసుకుంటున్న పౌషికాహారాన్ని సక్రమంగా తీసుకొని సద్వినియోగం చేసుకోవాలని సీడిపిఓ మంగవళ్లీ అన్నారు. శనివారం ఈ నెల 17వ తేదీ నుండి అక్టోబరు 16వ తేదీ రకు జరిగే 8వ రాష్ట్రీయ పోషణ మాసం లో భాగంగా స్తానిక హెల్త్ అర్బన్ సెంటర్‌లో కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా వైద్యులు గర్భవతులకు, బాలింతలకు పరీక్షలు నిర్వహించి వారు ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన వాటిపై పలు సలహాలు సూచనలు చేశారు. అనంతరం సిడిపిఓ మాట్లాడుతు శిశు మరియు చిన్నపిల్లల ఆహారపు అలవాట్లు, బాల్య దశ సంరక్షణ మరియు విద్య గురించి తల్లులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడియస్ సూపర్‌వైజర్లు ఆశీర్వాదమ్మ, అనురాధ, వెంకటేశ్వరమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ ఆశయసాధనకై విద్యార్థులు ఉద్యమించాలి

**నంద్యాల హాస్పటల్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త :**



భగత్ సింగ్ ఆశయ సాధనకై విద్యార్థులు ఉద్యమించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.ఆర్.నాయక్ తెలిపారు. శనివారం స్తానిక జిల్లా కార్యాలయంలో భగత్‌సింగ్ 118వ జయంతి సంధర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. విశ్వమానవ సౌభ్రాతృత్వం ఏర్పడాలని కోరుకుంటూ 1924లోనే భగత్‌సింగ్ ఒక ప్రమాణిక వ్యాసం ప్రచురించారని ఆయన తెలిపారు. అప్పటికి ఆయన వయస్సు 17 ఏళ్ళు అని ఆ వ్యాసంలోనే మానవులందరూ ఒకటే మనుషుల్లో పరాయివాడు అనే మాట ఉండని సమాజం కావాలన్నారు. ఆ భావనలోనే ఆయన గొప్పతనం ఓమిటో తెలస్తుందన్నారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్పులు, ఫీజురియంబర్స్‌మెంట్, మెస్ చార్జీలు వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ నిరంతరం విద్యార్థుల సమస్యలపై పోరాడుతుందని ఆయన తెలిపారు.నాయకులు సాయి,వరుణ్, హారీష్, అశోక్ పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణి

**అస్పరి,సెప్టెంబరు 27,ప్రభాతవార్త:**



రాష్ట్ర ప్రభుత్వం అంధించిన స్మార్ట్ రేషన్ కార్డులను స్తానిక రెవెన్యూ కార్యాలయంలో డీలర్లకు తహాసిల్దార్ రామేశ్వర్‌రెడ్డి అందజేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు ప్రభుత్వ ఆదేశాల మేరకు స్మార్ట్ రేషన్ కార్డులను మండలంలో 39 రేషన్ షాపులు ఉన్నాయని 20,013 కార్డులు రావడం జరిగిందని వీటిని లబ్దిదారులకు ఉచితంగా ఇళ్ళకు పంపడం జరుగుతుందని ఆయన తెలిపారు. విర్వోలు వీరేష్, హారికృష్ణ, డీలర్లు పాల్గొన్నారు.

## ప్రజల జీవితాలను మార్చడమే లక్ష్యంగా జిఎస్టీ తగ్గింపు

**తుగ్గలి,సెప్టెంబరు 27,ప్రభాతవార్త:**



పేద మధ్య తరగతి ప్రజల జీవితాలను మార్చడమే లక్ష్యంగా జీఎస్టీ సంస్కరణలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తెచ్చాయని టిడిపి మండల కార్యదర్శి తిరుపాల్‌నాయుడు తెలిపారు. శనివారం మండల పరిధిలోని రాంపల్లి గ్రామంలో ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్ ఆదేశ్వాల మేరకు ఇంటింటికి వెళ్ళి మొదటి దశలో భాగంగా జీఎస్టీ సంస్కరణలపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతు కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో భాగంగా ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తూ ప్రజల ఆర్థిక లబ్ది చేకూరుస్తుందో జీఎస్టీ 2.0 ద్వారా ప్రజలకు పెద్ద ఎత్తున మేలు జరుగుతుందన్నారు. జీఎస్టీ సంస్కరణల ద్వారా భవిషత్ తరాలను అభివృద్ధి వైపునకు నడిపిస్తుందని,ఆదా అయ్యే సొమ్ముతో ప్రజలు అభివృద్ధి చెందాలన్నారు. జీఎస్టీ సంస్కరణలపై మండలంలో 26 నుండి 30వవ తేదీ వరకు మొదటి దశలో ప్రతి గ్రామంలో జీఎస్టీ సంస్కరణలపై రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం మేరకు ప్రజలకు అవగాహామాన కార్యక్రమం నిర్వహిస్తామని ఆయన తెలిపారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటి వద్దకే రేషన్ స్మార్ట కార్డులు

**తుగ్గలి,సెప్టెంబరు 27,ప్రభాతవార్త:**



మండలంలోని రేషన్ కార్డుదారులకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా స్మార్ట్ కార్డులు అంధిస్తుందని వాటిని లబ్దిదారుల ఇంటి వద్దకే వచ్చి అదిస్తామని తహాసిల్దార్ రవి తెలిపారు. శనివారం రెవెన్యూ కార్యాలయంలో తహాసిల్దార్ స్మార్ట్ కార్డులను విడుదల చేశారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు మండలంలో పాత రేషన్ కార్డులను మార్పు చేసి వాటి స్థానంలో కొత్త డిజిటల్ కార్డులలో రేషన్ కార్డుదారుని పేరు, కార్డునెంబరు, రేషన్‌షాప్ నెంబరు, పోటోతో పాటు క్యూఆర్‌కోడ్ స్కాన్ చేసినచో కుటుబసభ్యులపూర్తి వివరాలు వస్తాయన్నారు. అక్టోబర్ 1 తేదీ వరకు సచివాలయ సిబ్బంది ద్వారా ఇంటి వద్దనే ఇవ్వబడుతందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహాసిల్దార్ సుదర్శనం, సీనియర్ అసిస్టెంట్ సుధాకర్‌రెడ్డి, ఆర్.ఐ.వెంకట్రాముడు, వీఆర్వోలు, డీలర్లు పాల్గొన్నారు.

## దేవనకొండ మండలంలో భారీ వర్షం....

- పొంగిపొర్లిన వాగులు, వంకలు - దేవనకొండ చెరువులో ఉదృతంగా ప్రవహిస్తున్న నీరు - నిలిచిపోయిన రాకపోకలు

**దేవనకొండ, సెప్టెంబరు27, ప్రభాతవార్త;** గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వాగులు, వంకలు పొంగి పొర్లాయి. మండలకేంద్రమైన దేవనకొండ చెరువుకు ఉదృతంగా వరదనీరు ప్రవహిస్తోంది. దీంతో ఆ మార్గంలో వెళ్లే వాహనాల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. అకాల వర్షం ధాటికి పత్తి, ఆముదం, వేరుశనగ తదితర పంటల్లోకి నీరు రావడంతో పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. వేలాది ఎకరాల్లో పంట నష్టం వాటిల్లింది. దీంతో అన్నదాతలు ఆర్థికంగా నష్టపోయారు. అలాగే అలారుదిన్నె వద్ద హంద్రీ వాగు ఉదృతంగా ప్రవహిస్తోంది. వాగులు, వంకలు పొంగి పొర్లడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రెవెన్యూ, పోలీసుశాఖల అధికారులు ప్రజలను అప్రమత్తం చేశారు.

## అధిక వర్షాల వలన నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

**పత్తికొండ,సెప్టెంబరు 27,ప్రభాతవార్త:**



మండల పరిధిలోని చిన్నహుల్తి, జూటూరు గ్రామాలలో పంట పొలాలను ఏపి రైతు సంఘం మండల కార్యదర్శి సిద్దయ్య శనివారం పరిశీలించి నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతు అధిక వర్షాల వలన పూర్తిస్థాయిలో నీట మునిగి పత్తిపంట నాశనం అయిందని దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని, ఎకరాకు దాదాపు రూ.70 ఏల వరకు రైతులు పెట్టుబడి పెట్టారని వారిని ఆదుకోవాలని ఆయన తెలిపారు. పత్తి నాణ్యత కోల్పవడం వలన ఆదోని ఇతర మార్కెట్‌లకు తీసుకొని పోతే మద్దతు ధర లభించడంలేదని రైతులు వాపోతున్నారని ప్రభుత్వం వెంటనే స్పంధించి రైతులకు మద్దతు ధరతో అమ్ముకునేలా చర్యలు తీసుకోవాలని, అంతే కాక ఇతర పంటలు వేసిన రైతాంగాన్ని ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామాంజనేయులు, మధు, గోపాల్, లక్ష్మన్న పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- డాక్టర్ స్వాతి

**ఆళ్లగడ్డ, సెప్టెంబర్ 27, ప్రభాతవార్తః** వర్షాకాలంలో కలుషీత నీరు, ఆహారం వల్ల వచ్చే టైఫాయిడ్ జ్వరాలు పరిసికలు, జబ్బులు, ఇతర ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయరాదని దోమల కాటు వల్ల మలేరియా, డెంగ్యూ, చికెనగున్యా జ్వరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అహోబిలం ప్రాథమిక ఆరోగ్యకేంద్ర మెడికల్ ఆఫీసర్ డా.స్వాతి తెలిపారు. శనివారం అహోబిలం ప్రాథమిక ఆరోగ్యకేంద్ర పరిధిలోని ఓబులంపల్లె గ్రామంలో డెంగ్యూ పాజిటివ్ కేసు వచ్చిన ఇంటికి వైద్యాధికారి డా.స్వాతి, గ్రామ సర్పంచ్ మౌలా కాశీం, కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ సుగుణ, డిప్యూటి హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వెంకటరమణ, మలేరియా సబ్‌యూనిట్ ఆఫీసర్ శివచంద్రారెడ్డి, స్థానిక మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ ఆశోక్, ఆరోగ్యసిబ్బంది ఉశేన్ బిలు కలిసి పరిశీలించిన అనంతరం గ్రామంలో ఇంటింటికి సీజనల్ వ్యాధులు, విషజ్వరాలు వంటి లక్షణాలు చికిత్సలు నివారణ నియంత్రణ చర్యల గురించి కరపత్రాల ద్వారా అవగాహన కల్పించారు. డెంగ్యూ పాజిటివ్ కేసులు వచ్చిన చుట్టు పక్కల 54 ఇళ్ళల్లో ఇండోర్ రెసిడ్యూయేల్ స్ప్రేయింగ్ చేయించారు. జ్వరం లక్షణాలు వున్నవారికి మలేరియా రక్తపూతలు తీసి కిట్ ద్వారా పరీక్షలు చేస్తే నెగటివ్ వచ్చాయి. తినే ఆహారం, పదార్థాలు ఈగలు, దోమలు, ఇతర కీటకాల ద్వారా కలుషితం కాకుండా మూతలు ఉంచుకోవాలని వాంతులు, విరేచనాలు రాకుండా కాచిచల్లార్చిన నీటిని తాగాలని, దోమలు కుట్టకుండా పిల్లలకు కాళ్లు చేతులకు బట్టలు వేయాలని నిద్ర సమయంలో దోమతెరలు వాడాలని అవగాహన కల్పించారు ఈకార్యక్రమంలో స్థానిక అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాటి కాపరులకు పెన్షన్ ఇవ్వాలని అసెంబ్లీలో మాట్లాడించడం హర్షణీయం

- ఎమ్మార్పీఎస్ నాయకులు

**మంత్రాలయం, సెప్టెంబరు27, ప్రభాతవార్త;**



కాటి కాపరులకు పెన్షన్ ఇవ్వాలని అసెంబ్లీలో మాట్లాడించడం హర్షణీయమని జై భీమ్ ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్లా అధ్యక్షులు ముత్తు సుమల, జిల్లా ప్రదాన కార్యదర్శి గర్జి హనుమన్న అన్నారు. శనివారం వారు పట్టణంలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలోనూ కాటికాపరులకు పెన్షన్ బీమా లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారి సమస్యలను గమనించిన జై భీమ్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కం జానయ్య మాదిగ 2024 ఎన్నికల ముందు రాష్ట్రవ్యాప్తంగా పోస్టుకార్డు ఉద్యమాన్ని మంత్రాలయం నియోజకవర్గం నుంచే ఏర్పాటు చేసి పలు జిల్లాల్లో పోస్టుకార్డు ఉద్యమాన్ని చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా అసెంబ్లీలో ఆ సమస్యపై చర్చించడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కాటికాపర్లు 1,45,000 మంది ఉన్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ విడుదల చేసి వెంటనే వీరి వృత్తిని త్వరగా గుర్తించి గుర్తింపు కార్డులు, పెన్షన్, బీమా ఇప్పించేందుకు పోరాడతామన్నారు. ఇప్పటికైనా కాటి కాపరుల సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి మాదిగరత్నం, జైభీమ్ ఎమ్మార్పీఎస్ మంత్రాలయం నియోజకవర్గ నాయకులు దేవరపాటి అనిల్‌కుమార్, మారెన్న, గోపాల్, మండలాధ్యక్షులు గాడిమోడి నరసింహులు పాల్గొన్నారు.

## వాగు దాటే ప్రయత్నం చేయవద్దు

**కొత్తపల్లె, సెప్టెంబర్ 27, ప్రభాతవార్తః** భారీ వర్షాలు కురుస్తున్నందు వల్ల ఏవరు వాగులు దాటే ప్రయత్నం చేయవద్దని ఆత్మకూరు గ్రామీణ సిఐ సురేష్‌కుమార్‌రెడ్డి హెచ్చరించారు. ఆయన శనివారం మండల పరిధిలోని ఎం లింగాపురం, శివపురం గ్రామాల మధ్య ఉన్న పెద్దవాగును పరిశీలించారు. ఈసందర్భంగా ఆయనమాట్లాడుతూ వర్షాలకు పెద్దవాగు ఉధృతి ఎక్కువగా ఉందని ఏవరు ద్విచక్రవాహనపై గానీ, ఆటోలో గానీ వాగులు దాటే ప్రయత్నం చేయవద్దని ప్రమాదాలు కొనితెచ్చుకోవద్దని ఆయన హెచ్చరించారు. ఆయన వెంట ఏఎస్ఐ రాంనాయక్, సిబ్బంది ఆశ్వక్, షేక్షావలి తదితరులున్నారు.

## ప్రతిఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలి

- టీడీపీ మండల కన్వీనర్ విజయభాస్కర్

**దేవనకొండ, సెప్టెంబరు27, ప్రభాతవార్త;**



ప్రతిఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని దేవనకొండ టీడీపీ మండల కన్వీనర్ విజయభాస్కర్ పిలుపునిచ్చారు. శనివారం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మండలంలోని నేలతలమరి, దేవనకొండ ప్రధాన రహదారికి ఇరువైపులా ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు పెరిగి పెద్దవైతే మంచి గాలి, వాతావరణం, సకాలంలో వర్షాలు కురుస్తాయన్నారు. ప్రతిఒక్కరూ మొక్కలు నాటి పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ రాజ్‌కుమార్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ముగిసిన కబడ్డీ పోటీలు

**ఆదోనిలీగల్, సెప్టెంబరు27, ప్రభాతవార్త;**




ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఈనెల 26, 27వ తేదీల్లో జరిగిన రాయలసీమ విశ్వవిద్యాలయం డిగ్రీ అంతర్ కళాశాలల కబడ్డీ పోటీలు శనివారం ముగిశాయి. కళాశాల చైర్మన్ విట్టా సతీష్ ఈ పోటీలను ప్రారంభించడం జరిగింది. తీవ్ర వర్షాభావ పరిస్థితుల్లో ఈ పోటీలను కళాశాల ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేయడంతో విజయవంతంగా ముగిశాయని కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ తెలిపారు. ఈ పోటీల్లో కర్నూలు జిల్లా పరిధిలోని 13 డిగ్రీ కళాశాలల కబడ్డీ జట్లు పాల్గొనగా, ఫైనల్‌కు రాయలసీమ విశ్వవిద్యాలయం జట్టు మరియు ఆదోని ఆర్ట్స్ కళాశాల జట్లు పోటీ పడగా ఆదోని ఆర్ట్స్ కళాశాల జట్టు విజయం సాధించిందన్నారు. రాయలసీమ విశ్వవిద్యాలయం రన్నర్‌గా నిలిచిందన్నారు. ప్రధానోత్సవానికి కళాశాల కరస్పాండెంట్ దైవాదీనంరెడ్డి, ప్రిన్సిపాల్ మురళీమోహన్ పాల్గొని విజేతలకు బహుతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ శివకిషోర్, పీడీ ఎర్రిస్వామి, పీఈటీలు శివకుమార్, చెన్నబసవ, హరి, బసవరాజు, రవి, కేశవ్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రిపై బాలకృష్ణ వ్యాఖ్యలు చేయడం తగదు

- మద్దికెర వైసీపీ మండల కన్వీనర్ మల్లికార్జునయాదవ్, జెడ్పీటీసీ మురళీధర్‌రెడ్డి

**మద్దికెర, సెప్టెంబరు 27, ప్రభాతవార్త;**



మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిపై హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ అసెంబ్లీ సాక్షిగా దుర్భాషలాడడం సమాజానికి సిగ్గుచేటని మద్దికెర వైసీపీ మండల కన్వీనర్ మల్లికార్జునయాదవ్, జెడ్పీటీసీ మురళీధర్‌రెడ్డి అన్నారు. శనివారం వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే స్థాయిలో ఉన్న బాలకృష్ణ తన స్థాయి మరిచి హుందాగా వ్యవహరించకుండా ఇలా చౌకబారు వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. ఇకనైనా సభ్యత, సంస్కారం నేర్చుకోవాలని హితవు పలికారు. కూటమి ప్రభుత్వం ఉల్లి, టమోటా పండించిన రైతులకు న్యాయం చేయాలన్నారు. వారిని ఆదుకోకపోతే రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు గంపల వెంకటేష్, బండారు ఆంజనేయులు, ఎంపీటీసీ గద్దల అంజి, చిట్టి పాల్గొన్నారు.

## తగ్గని పెద్దవాగు.. తప్పని తిప్పలు

**కొత్తపల్లె, సెప్టెంబర్ 27, ప్రభాతవార్తః** శివపురం నుండి ఎం లింగాపురం వెళ్లెదారిలో పెద్దవాగు ఉధృతి తగ్గకపోవడంతో రాకపోకలకు ప్రజలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. శనివారం ముసలిమడుగు, ఎర్రమఠం గ్రామాల్లో వివాహకార్యక్రమాలు ఉండడంతో వివాహాలు వచ్చే జనం ట్రాక్టర్‌పై ప్రమాదకరంగా వాగుదాటారు. ఏదైనా అత్యవసర ఆరోగ్య సమస్యలు వస్తే రాత్రి సమయాల్లో వాగుదాటలేమని ఆ గ్రామాల ప్రజలు అందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి వంతెన నిర్మించాలని అయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## సేవారత్న అవార్డు దక్కించుకున్న ఖాజాబేగ్

- రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఖాజాబేగ్‌కు వరించిన సేవారత్న అవార్డు..

**వెల్దుర్తి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త :**



వెల్దుర్తి పట్టణానికి చెందిన హిందీ పండిట్ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఎం.ఖాజాబేగ్‌కు మ్యాజిక్ బుక్ ఆఫ్ ఇండియా,ఫరిదాబాద్,హార్యానా సంస్థ సేవా రత్న అవార్డుతో సత్కరించింది.ఇప్పటివరకు ఎన్నో అవార్డులు అందుకున్న ఖాజాబేగ్‌కు గ్రామపెద్దలు, స్వచ్చందసేవాసంస్థలు, కుటుంబ సభ్యులు ప్రత్యేకంగా అభినందించారు.ఇప్పటివరకు అతను పనిచేసిన చోట విద్యార్థులను ఉన్నతస్థాయికి ఎదిగేలా తీర్చిదిద్ది తన కంటూ ఒక ప్రత్యేక గుర్తింపు పొందిన ఘనత ఆయనకే దక్కింది.ప్రస్తుతం ఆ ఉపాధ్యాయుడు తుగ్గలి మండలం రామలింగాయపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎంగా పనిచేస్తున్నారు.

## బలిజ కులస్థుల ఆత్మగౌరవాన్ని కాపాడండి

**ఉయ్యాలవాడ, సెప్టెంబర్ 27, ప్రభాతవార్తః**



ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి ప్రభుత్వం దొమ్మరి కులం పేరు మార్పులోని (గిరి బలిజ) బలిజ అనే పదం చేర్చడం బలిజ కులస్థులను అవమానపరిచేవిధంగా ఉందని బలిజ కులస్థులు నరసింహా, వెంకటసుబ్బయ్యలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ బలిజ కులానికి ఎంతో చరిత్ర ఉందని దీనిని ఇతర కులస్థులకు ఇవ్వడం చాల బాధకరమైందని శ్రీకృష్ణదేవరాయలు వంటి గొప్ప రాజులను అవమానించేవిధంగా ఉందని వారన్నారు. కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నం.5ను వెంటనే వెనక్కుతీసుకోవాలని లేనియేడల బలిజ కుస్థులందరం కలిసి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామన్నారు. కూటమి ప్రభుత్వం పెద్ద మనుసుతో ఆలోచించి బలిజ అనే కులం పేరు ఏవరికి ఇవ్వకూడదని బలిజ కులస్థుల ఆత్మగౌరవాన్ని దెబ్బతియ్యరాదని దొమ్మరి బలిజ అనే జీవో నం.5ను వెంటనే రద్దుచేయాలని తహశీల్దార్ ప్రసాద్‌బాబుకు వినతిపత్రం ద్వారా విన్నవించుకోవడం జరిగిందన్నారు.

## ఘనంగా అనంత డీగ్రీ కళాశాలలో ప్రెషర్స్ డే

**ఆళ్లగడ్డ, సెప్టెంబర్ 27, ప్రభాతవార్తః**



ఆళ్లగడ్డ పట్టణంలోని అనంత జూనియర్ కళాశాలలో శనివారం అనంత విద్యాసంస్థల అధినేత అనంత రామసుబ్బారెడ్డి, చైర్‌పర్సన్ అనంత విజయలక్ష్మిల ఆధ్వర్యంలో ప్రెషర్స్ డే ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు తమ ప్రతిభను మెరుగ్గా ప్రదర్శిస్తు ఉన్నతస్థాయిలకు చేరుకోవాలని వారు తెలిపారు. అనంతరం అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

## లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

**మంత్రాలయం, సెప్టెంబరు27, ప్రభాతవార్త;**



టీడీపీ జిల్లా అధ్యక్షుడు పి.తిక్కారెడ్డి ఆదేశాల మేరకు శనివారం కార్డుదారులకు స్మార్ట్ రేషన్‌కార్డులను పంపిణీ చేసినట్లు టీడీపీ యువ నాయకుడు కృష్ణమోహన్‌రెడ్డి, మంత్రాలయం నియోజకవర్గ టీడీపీ బీసీ సెల్ అధ్యక్షులు మాధవరం అమరనాథ్‌రెడ్డి తెలిపారు. మండలంలోని మాధవరం గ్రామంలో షాపు నంబర్ 11లో లబ్ధిదారులకు కివ్ఆర్ కోడ్ స్కాన్‌తో కూడిన స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేసినట్లు తెలిపారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ సాయికుమార్‌రెడ్డి, విలేజ్ సర్వేయర్, టీడీపీ నాయకులు డీలర్ లక్ష్మన్న, నవకోటి నారాయణ, నరసింహులు, ఉమాకాంత్‌రెడ్డి, వడ్డే వీరేష్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## బాలాత్రిపుర సుందరీ అలంకరణలో శ్రీ వాసవీమాత

- అమ్మవారిని దర్శించుకుని పూజలు చేసిన ఆర్యవైశ్యులు, భక్తులు

**ఆదోనిలీగల్, సెప్టెంబరు27, ప్రభాతవార్త;**



ఆదోని పట్టణంలోని నగరేశ్వరస్వామి ఆలయంలో కొలువైన శ్రీ వాసవీమాత శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా శనివారం బాలాత్రిపురసుందరీ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మిరియాల రాంప్రసాద్, కార్యదర్శి బింగి సూర్యమనోహరరావు, కోశాధికారి జె.పి.వాసు, ఉపాధ్యక్షులు టి.జి.రాంప్రసాద్, సంఘం సభ్యులు, మహిళా మండలి అధ్యక్షులు వి.త్రివేణి, కార్యదర్శి బూదూరి సంగీత, కోశాధికారి ప్రతాప్, హిమబిందు, మహిళా మండలి సభ్యులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శరన్నవ రాత్రోత్సవాల్లో భాగంగా 9 రోజులపాటు అమ్మవారు భక్తులకు వివిధ రూపాల్లో దర్శనమిస్తారని చెప్పారు.

## దెబ్బతిన్న పంటలు పరిశీలించిన అధికారులు

**దేవనకొండ, సెప్టెంబరు 27, ప్రభాతవార్త;**




మండలంలో అధిక వర్షాలకు దెబ్బతిన్న పంటలను శనివారం తహసీల్దార్ రామాంజనేయులు, ఏఓ ఉషారాణిలు, సిబ్బంది పరిశీలించారు. పత్తి, ఆముదం, మిర్చి తదితర పంట పొలాల్లోకు వర్షపునీరు చేరడంతో పంటలు దెబ్బతిన్నాయని వారు గుర్తించారు. దెబ్బతిన్న పంటలను అంచనా వేసి పంట నష్ట నివేదికలు తయారు చేసి ప్రభుత్వానికి పంపుతామని వారు చెప్పారు.

## వరుస ఐపిలతో వణికి పోతున్న భాధితులు

- రూ.1.50 కోట్లకు ఓ వ్యక్తి ఐ.పి.కి రంగం సిద్ధం...?

**నందికొట్కూరు,సెప్టెంబరు 27,ప్రభాతవార్త:** పట్టణంలో గత రెండు మూడు నెలలుగా వరుసగా పలువురు వ్యక్తులు ఐ.పి.లు చేస్తుండడంతో భాధితులు వణికి పోతున్నారు. ఇటీవలే ఒక రియల్ ఎస్టేట్ వ్యాపారి దాదాపు రూ.50 కోట్లకు పైగా ఐ.పి. చేయడంతో భాధితులు లబోధిబో మంటున్నారు. అధి మరవక ముందే మరో వ్యాపారి రూ.1.50 కోట్లకు ఐ,పి. చేసేందుకు రంగం సిద్ధం చేసుకున్నట్లుగా పుకార్లు వినిపిస్తున్నాయి. పట్టణంలో ఎలాంటి రిజిస్ట్రేషన్ (అనుమతులు) లేకుండా కోట్ల రూపాయలు చీటీలు నడిపిస్తు ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్నా ఎవరు పట్టించుకోవడంలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. అలాగే పుట్ట గొడుగుల్లా వడ్డీ వ్యాపారస్తులు పుట్టుకొచ్చి ప్రభుత్వ నిభంధనలకు విరుద్ధంగా అధిక వడ్డీలు వసూలు చేస్తు అప్పు తీసుకున్నవారిని ముప్పు తిప్పలు పెడుతున్నారని చర్చించుకుంటున్నారు. నూతనంగా వ్యాపారం మొదలు పెట్టేవారు ఎక్కువ భాగం వడ్డీ వ్యాపారస్తులపై ఆధార పడడంతో వారు కోరినంత వడ్డీ చెల్లిస్తు వివిధ రకాల వ్యాపారాలు మరియు రియల్ ఎస్టేట్ బిజినెస్ కొనసాగిస్తున్నారు. ఏదైన అటు ఇటు జరిగితే ఆత్మహత్యలు లేక ఐ.పి.లు చేస్తుండడంతో వడ్డీ వ్యాపారస్తుల గుండెల్లో రైళ్ళు పరుగెడుతున్నాయని స్తానికులు జోరుగా చర్చించుకుంటున్నారు.

# సాదారణ ఎన్నికలను తలపించిన విశ్రాంత ఉద్యోగుల ఎన్నికలు

: విజయసాదించిన ఏనుగు గుర్తు ప్యానల్



**నంద్యాల, సెప్టెంబరు 27, ప్రభాతవార్తప్రతినిధి :** నంద్యాల పట్టణంలో శుక్రవారము జరిగిన విశ్రాంత ఉద్యోగుల ఎన్నికలు సాదారణ ఎన్నికలను తలపించారు. జెఒరుగా వర్షము కురుస్తున్న ఇళ్లకే పరిమితము కాకుండా ఏకంగా రిస్కు తీసుకుని పోలింగు వద్దకు చేరుకుని మరీ ఓటు వేశారు. ఇందులో ఏనుగు గుర్తు ఒక ప్యానల్ బంతి గుర్తు మరో ప్యానల్ పోటీ చేశారుఈ పోటీలో ఏనుగు గుర్తు ప్యానల్ అభ్యర్థులు ఘనవిజయం సాదించింది. విశ్రాంత ఉద్యోగుల ఓట్లు మొత్తం 3006 ఉండగా పోల్ అయిన ఓట్లు 799 మాత్రమే ఏనుగు ఈగుర్తు నుండి అద్యక్షునిగా పోటీ చేసిన కె.రామసుబ్బయ్యకు 447 ఓట్లు సాదించారు. ప్రత్యర్థిబంతి గుర్తు అభ్యర్తి పుల్లారెడ్డికి 317 మాత్రమే లబించాయి. సహాద్యాక్షులుగా ఏనుగు గుర్తుకు తరుపున గఫారు పోటీ చేయగా అయనకు 446 ఓట్లు రాగా బంతి అభ్యర్థికి 320 మాత్రమే వచ్చాయి. కోశాదికారిగా ఏనుగు గుర్తు నుండి సిహెచ్‌డేవిడ్ పోటీచేయగా అయనకు 415 ఓట్లు రాగా బంతి అభ్యర్థికి 315 ఓట్లు మాత్రమే వచ్చాయి. అలాగే వై డికయ్య 415 పివద్మనాభుడుకు 432, పిరంగారావుకు 421 కె.శ్యామల్కుఉ 417 బి.వెంకటేశ్వర్లుకు 419ఓట్లతో గెలుపొందారు. అయితే జోరు వర్షాములో ఓట్లు లెక్కింపు శుక్రవారము రాత్రి వాయిదా పడి శనివారము ఉదయం స్టెరీ ఓట్లు లెక్కింపు జరిగింది. ఈలెక్క మద్యహ్నము వరకు సాగింది.లెక్కింపులో మేకల లింగస్వామి బారీ మెజార్టితో విజయం సాదించారు. ఇందులో లింగస్వామికి 447 ఓట్లు రాగాబంతి అభ్యర్థికి 322 ఓట్లు మాత్రమే వచ్చాయా దీనితో విశ్రాంత ఉద్యోగులు జనరల్ సెక్రటరీగా మేలక లింగస్వామికి 125 ఓట్ల మెజార్టితో ఘనవిజయం సాదించారు.ఈయన విజయంతో లింగస్వామి అబిమానులు బారీగా సంబరాలు చేసుకున్నారు. అయనను ఎత్తుకు ఊరేగించారు. ఈ ప్యానల్ ఘధనవిజయం వెనుక లింగస్వామి శ్రమదాగిఉందని అందరూ కొనియాడారు. మొత్తం మీద విశ్రాంత ఉద్యోగుల ఎన్నికలు అసెంబ్లీ ఎన్నికలను తలపించాయి.



# లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన ఎంపీపీ



**మహానంది, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:** అధిక వర్షాల కారణంగా ఇబ్బంది పడుతున్న లోతట్టు ప్రాంతాలను ఎంపీపీ బుద్దారెడ్డి యశస్విని పరిశీలించారు. తిమ్మాపురంలోని ఎస్సీ కాలనీలో భారీవృక్షం నేలవాలి ఇళ్లు ధ్వంసం అయిన నిరుపేద బాధితులకు సొంతంగా రూ.5వేలు ఆర్థికసాయం అందజేశారు. అబ్బీపురం చెంచుగూడెంలో పర్యటించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కాలనీవాసులకు అన్న వితరణ కార్యక్రమం ఏర్పాటుచేసి వారికి వడ్డించి కాలనీవాసులతో కలిసి భోజనం చేశారు. విద్యుత్ సమస్యలపై కాలనీవాసులు తెలపగా వెంటనే విద్యుత్ ఏఈ ప్రభాకర్‌రెడ్డికి ఫోన్‌చేసి సమస్యను వివరించి పరిష్కరించాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎంపీడిఓ మహబూబ్ దౌలా, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈఈ పవన్‌కుమార్, ఏపీవో మల్లిఖార్జున, అబ్బీపురం సర్పంచ్ శవ్వ శ్రీలక్ష్మీ, పంచాయితీ సెక్రెటరీ నాగజ్యోతి, వీఆర్వో మోహన్, గ్రామసచివాలయ సిబ్బంది, టిడిపి నాయకులు కందుల భూపాల్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి దస్తగిరి, ఉల్లి మధు, తెలుగుగంగ 9వ బ్లాక్ చైర్మన్ హరిప్రసాద్‌రెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్, మండల కార్యదర్శి సామేలు తదితరులు పాల్గొన్నారు. తిమ్మాపురం గ్రామంలో రింగురోడ్డు వెంట ఉన్న వంకకాల్వ వెంట సర్పంచ్ కల్లె శ్రీలక్ష్మీ పూడికతీత పనులుచేపట్టి వర్షపు నీరు వెళ్లెవిధంగా చేపట్టారు.

# అమ్మవారికి మాజీ ఎంఎల్ఏ ప్రత్యేకపూజలు



**చాగలమర్రి, సెప్టెంబరు 27, ప్రభాతవార్త** చాగలమర్రి పట్టణంలోని అమ్మవారిశాలలో దసరా నవరాత్రుల సందర్భంగా ఆళ్లగడ్డ మాజీ శాసనసభ్యులు గంగులబ్రిజేంద్రారెడ్డి ఆర్యవైశ్యసంఘ నాయకుల పిలుపుమేరకు చాగలమర్రిలోని అమ్మవారిశాలలో శనివారం పూజలు నిర్వహించారు. వేదపండితులు, ఆర్య వైశ్య సంఘం సభ్యులు వేదమంత్రాలతో స్వాగతం పలికారు.అనంతరం వేదపండితులు ఆయనకు ఆశీర్వాదాలు అందజేసి తీర్థప్రసాదాలు అందజేయగా ఆర్యవైశ్యసంఘం సభ్యులు శాలువాతో సత్క రించారు. ఎంపిపి వీరభద్రుడు, మండల కన్వీనర్ కుమార్‌రెడ్డి, పత్తినారాయణ, రాష్ట్ర సేవాదళ్ అధ్య క్షులు చుందూరువెంకటరమణ,ఉపసర్పంచ్ మొహమ్మద్ సోహెల్,లక్ష్మిరెడ్డి తబ్బిబ్‌పవన్ కుమార్, శేషు, రమేష్, పెయింటర్ షరీప్, రమణారెడ్డి, దస్తగిరి,బాలబుజ్జి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# కర్నూలు జిల్లా కలెక్టర్‌ను కలిసిన ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి

– ఆలూరు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని టీడీపీ ఇన్‌చార్జి వినతి



**ఆలూరు, సెప్టెంబరు27, ప్రభాతవార్త;** జిల్లా కలెక్టర్ డా.ఎ.సిరిని శనివారం కర్నూలులో ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శాలువా వేసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గ అభివృద్ధికి, ఆలూరు నియోజకవర్గంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కలెక్టర్ హామీ ఇచ్చినట్లు చెప్పారు.

# వేరు వేరుగా .. కోడుమూరులో స్మాట్ రేషన్ కార్డుల పంపిణీ

**కోడుమూరు,సెప్టెంబర్ 27, ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో ప్రతిష్ఠాత్మకంగా కూటమి ప్రభుత్వం చేపట్టిన స్మాట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం కోడుమూరు పట్టణంలో శనివారం స్థానిక టీడీపీ శ్రేణులు వేరు వేరుగా... పంపిణీ చేసేందుకు శ్రీకారం చుట్టారు. నియోజకవర్గ సినియర్ టీడీపీ నేత,జిల్లా కెడిసిసి చైర్మన్ డి.విష్ణువర్ధన్‌రెడ్డి,కోడుమూరు శాసన సభ్యులు బొగ్గుల దస్తగిరిల ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న స్మాట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక టీడీపీ శ్రేణులు ఎంతో అట్టాహాసంగా చేపట్టారు. కాగా ఒకే నేత నీడలో ఉన్న శ్రేణులు ఒక్క సారిగా రెండుగా ఏర్పడి ఈ కార్యక్రమాన్ని చేపట్టడంతో పలువురికి చర్చనీయాంశంగా మారింది. వీరంతా ఈ కార్యక్రమాన్ని ఉమ్మడిగా నిర్వహించాల్సి ఉండగా వీరంతా వేరు వేరుగా నిర్వహించడం కొసమెరుపు. ఏది ఏమైతేనేం ఈ కార్యక్రమాన్ని కొందరు శ్రేణులు పట్టణంలోని మూడవ వార్డులో నిర్వహించగా మరి కొందరు శ్రేణులు 13వ వార్డుల్లో స్మాట్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఇలా సాగిన స్మాట్ కార్డుల పంపిణీ కార్యక్రమం చేపట్టిన మూడవ వార్డుల్లో టీడీపీ నాయకులు గాజుదిన్నే ప్రాజెక్టు చైర్మన్ కె.యి మల్లికార్జునగౌడ్,పట్టణ టీడీపీ అధ్యక్షుడు గంగాధర్ నాయుడు,మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ ఎల్లప్ప నాయుడు, బలరామ్, బి.లక్ష్మన్న, ఇంతియాజ్, మాల మునిస్వామి, శ్రీనివాసులు, విఆర్వోలు ఎల్లప్ప, పరమేశు,డీలర్లు శేఖర్, మాధవస్వామి, శివరాముడు,పురుషోత్తమ్,సురేష్‌లు పాల్గొన్నారు. అదే విధంగా పట్టణంలోని 13 వ వార్డులో చేపట్టిన కార్డుల పంపిణీ కార్యక్రమంలో కోడుమూరు మండల టీడీపీ కన్వీనర్ రామక్రిష్ణారెడ్డి, బిజెపి మండల కన్వీనర్ మహేష్ నాయుడు, స్థానిక టీడీపీ శ్రేణులు గోపాల్ నాయుడు,బలరామ్,గోరంట్ల సర్పంచ్ బాలక్రిష్ణ,డీలర్ క్రిష్ణ, వికలాంగుల సంఘం నాయకులు సురేష్, చేనేత కార్మిక సంఘం నాయకులు భాస్కర్‌లు ఉన్నారు. ఒకే రోజు ఇక్కడ వేరు వేరుగా నిర్వహించిన స్మాట్ రేషన్ కార్డుల పంపిణీ వల్ల రెవెన్యూ అధికారులు కొంత తడబడ్డారనే చెప్పాలి.

# ఘనంగా కోట్ల వర్ధంతి వేడుకలు



**కోడుమూరు,సెప్టెంబర్ 27, ప్రభాతవార్త :** దివంగత మాజీ ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కరరెడ్డి 24వ వర్ధంతి వేడుకలు శనివారం కోడుమూరులో ఘనంగా జరిగాయి. స్థానిక కోట్ల సర్కిల్ దగ్గర పెద్దాయన మనువడు కోట్ల కౌశిక్‌రెడ్డి కోట్ల విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక ప్రజల నుద్దేశించి మాట్లాడారు. ఈయన వెంట స్థానిక టీడీపి శ్రేణులు లక్ష్మయ్యశెట్టి, శివ, మధు, రఘు, వెంకి,దస్తగిరి, షఫి ఉన్నారు.

**వలువురి నివాళులు :** పెద్దాయన హయంలో లబ్ది పొందిన ఈ ప్రాంతంలోని కాంగ్రెస్ పార్టీకి చెందిన కొంత మంది కోడుమూరుకు వచ్చి కోట్ల విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు.

# రైతులకు అండగా కూటమి ప్రభుత్వం

– టిడిపి మండల కన్వీనర్ లింగస్వామి గౌడ్



**కొత్తపల్లె, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:** రైతులకు అండగా కూటమి ప్రభుత్వం ఉంటుందని భారీవర్షాలకు మండలంలో సాగుచేసిన పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని నష్టపోయిన రైతాంగాని న్ని ప్రభుత్వం అన్నివిధాల ఆదుకుంటుందని టిడిపి మండల కన్వీనర్ లింగస్వామి గౌడ్ తెలిపారు. భారీవర్షాలకు మండలంలో సాగుచేసిన మొక్కజొన్న, పత్తి ఇతర పంటలు పూర్తిగా దెబ్బతిన్నట్లు తెలిపారు. రైతులు ఏవరు అధైర్యపడవద్దని ప్రభుత్వం అన్నివిధాల ఆదుకుంటుందన్నారు. దెబ్బతిన్న పంటల వివరాలపై స్థానిక ఎమ్మెల్యేకు సమాచారం అందించామన్నారు. ఎమ్మెల్యే ద్వారా జిల్లా అధికారులకు సమాచారం అందించి నష్టపోయిన పంటలకు పరిహారం అందేవిధంగా చర్యలు తీసుకుంటామన్నారు. వర్షాలకు మట్టిమిద్దెలు పడిపోయినట్లయితే రెవిన్యూ అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. శివపురం వద్దగల పెద్దవాగుపై హై లెవెల్ వంతెన నిర్మాణం చేపట్టెందుకు ఎమ్మెల్యే జయసూర్యకు ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపినట్లు తెలిపారు. మండలంలోని అన్నిగ్రామాల్లో ఎమ్మెల్యే జయసూర్య, నంద్యాల పార్లమెంటు ఇంచార్జీ మాండ్ర శివానందరెడ్డి సహకారంతో అన్ని గ్రామాల్లో రహదారుల నిర్మాణం పూర్తిచేశామన్నారు.

# జి ఎస్ టి తగ్గింపుతో కలిగే ప్రయోజనాలు అందరు తెలుసుకోవాలి



**ఆళ్లగడ్డ, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:** పేద, మధ్య తరగతి కుటుంబాలకు తగ్గించిన జి ఎస్ టి వల్ల ఏ ఏ వస్తువులపై ఎంత తగ్గించడం జరిగింది, దాని వల్ల కలిగే ప్రయోజనాలు ప్రతిఒక్కరు తెలుసుకోవాలని ఆళ్లగడ్డఎంపీడిఓ నూర్జహన్ తెలిపారు. శనివారం ఆళ్లగడ్డ మండల పరిధిలోని పాత కందుకూరు సచివాలయం వద్ద ఎంపీడిఓ, వెలుగు ఏపీఎం గోపాల్, పంచాయితీ సెక్రెటరీ యేసుదాసు, సచివాలయ సిబ్బంది సూపర్ జీఎస్‌టి, సూపర్ సేవింగ్స్‌పై గ్రామ సభ నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీడిఓ నూర జ్జహన్ మాట్లాడుతూ జీఎస్‌టి 2.0ని అవిష్కరించడంతో భారతదేశ జీఎస్‌టి వల్ల ఒక మైలురాయి పరివర్తనకు మేలు అవుతుందన్నారు. తదుపరి సంస్కరణలు పన్నుశ్లాబులను 5 శాతం, 18 శాతం, 40 శాతం సులభతరం చేస్తాయన్నారు. ప్రామాణిక రేటు 18 శాతం చాల వస్తువుల సేవలకు వర్తిస్తుందన్నారు. మెరిట్ రేట్ 5శాతం ముఖ్యమైన వస్తువులు, ప్రాధాన్యత రంగాలకు ఉంటుందన్నారు. డిమెరిట్ రేటు 40శాతం వస్తువులు, విలాసవస్తువులకు ఎంపిక చేసిన అప్లికేషన్ వ్యక్తిగత ఆరోగ్య అండ్ జీవిత భీమాపై జీఎస్‌టి మినహాయింపు ఇవ్వబడుతుందని ఆమె తెలిపారు.

# స్మార్ట్ రేషన్‌కార్డులు పంపిణీకి చర్యలు



**హోలహర్వి, సెప్టెంబరు27, ప్రభాతవార్త;** స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ పగడ్బందీగా చేపట్టాలని తహసీల్దార్ లక్ష్మీనారాయణ అన్నారు. శనివారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో చౌకదుకాణ డీలర్లకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 12 వేల రేషన్ షాపులు ఉన్నాయన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ఆదివారం నుంచి ఆయా గ్రామాల వీఆర్వోలు, సచివాలయ ఉద్యోగులు ఇంటింటికి తిరిగి పంపిణీ చేయాలని ఆదేశించారు. అక్టోబర్ 1వ తేదీ నుంచి రేషన్ షాపుల డీలర్లు పంపిణీ చేయాలన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీలో అవకతవకలు జరగకుండా చూడాలన్నారు. అలాగే చౌక దుకాణాల డీలర్లు రేషన్ బియ్యం పంపిణీలో అక్రమాలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతినెలా 1వ తేదీ నుంచి 10వ తేదీ వరకు రేషన్ బియ్యం పంపిణీ చేయాలన్నారు. డిప్యూటీ తహసీల్దార్ బ్రహ్మయ్య, ఆర్ఐ రాజశేఖర్, ఆయా గ్రామాల వీఆర్వోలు, డీలర్లు పాల్గొన్నారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**మహానంది, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:** వాగులు, కాల్వల వద్ద ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ రాంమోహన్‌రెడ్డి కోరారు. శనివారం పాలేటివాగుతో పాటు బుక్కాపురం వాగు పొంగిపోర్లడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. నీటి ప్రవాహం ఉండడంతో ఏవరేగాని నీటిని దాటే ప్రయత్నం చేయరాదని ఎస్ఐ తెలిపారు.

# స్వాతంత్ర్య పోరాటంలో బహుజనుల పాత్ర మరువలేనిది

**కర్నూలు విద్య, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:**



భారత స్వాతంత్ర్య ఉద్యమంలో కర్నూలు జిల్లా పాత్ర కీలకమైంది. కర్నూలుకు చెందిన బహుజన నాయకుడు సర్దార్ నాగప్ప ఆయన సతీమణి అమరావతమ్మల స్వాతంత్ర్య పోరాటంలో నిర్వహించిన పాత్ర స్వాతంత్ర్య ఉద్యమ చరిత్రలో కర్నూలు జిల్లాను అగ్రభాగన నిలిపింది. గాంధీజీ కర్నూలు పర్యటన అనంతరం ఆయన పిలుపుతో ప్రేరణ పొందిన నాగప్ప చదువుకు స్వస్థిచెప్పి ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. వివాహం అనంతరం ఆయన భార్య అమరావతమ్మ కూడ సత్యాగ్రహంలో పాల్గొనడమే కాక నిండుచులాలి ఉండగానే జైలు జీవితం గడిపింది. జైలులోనే బిడ్డను ప్రసవించింది. సర్దాన్ నాగప్ప ఒకస్వాతంత్ర్య సమరయోధుని జీవిత చరిత్ర పుస్తకావిస్కరణ కూడ ఆయన జయంతినాడు 6-10-2025 అవిష్కరణ జరుగును. స్వాతంత్ర్య పిపాస కలిగిన ప్రజలు ఆయన అభిమానులు పాల్గొ నాలని వారికి ఘన నివాళి అర్పించాలని బహుజనుల విద్యావంతుల వేదిక పిలుపునిచ్చింది. ఆహ్వాన కమిటీ అధ్యక్షులు నక్కలమిట్ట శ్రీనివాసులు, బహుజన విద్యావంతుల వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు జేవి కృష్ణయ్య, రాష్ట్రఅధ్యక్షులు దాసరి రామశేషయ్య, ప్రధాన కార్యదర్శి పెరికల రంగసా వ్మి వర్మ శివశంకర్, కరుణాకర్ కుటుంబ సభ్యులు, సర్థాన్ నాగప్ప కుమార్తె సర్థాన్ విజయలక్ష్మి పాల్గొన్నారు.

# నేడు ఓంగోలులో నిర్వహించే గిరిజన ప్రజాచైతన్యయాత్రను జయప్రదం చేయండి



**నంద్యాల, సెప్టెంబరు 27, ప్రభాతవార్త** ఓంగోలులో ఆదివారం నిర్వహించే నిర్వహించే గిరిజన ప్రజాచైతన్యయాత్రను విజయవంతం చేయాలని గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాజునాయక్ పిలుపు నిచ్చారు. శనివారం నంద్యాల పట్టణంలోని జిపిఎస్ కార్యాలయంలో ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ చైతన్యయాత్రకు మాజీ ఎస్‌టి కమీషన్ సభ్యులు వడిత్యాశంకర్‌నాయక్, ప్రముఖులు, మేధావులు, గిరిజనసంఘనేతలు హాజరవుతున్నారన్నారు. ఈనెల28న ఓంగోలు జిల్లాలో గిరిజనభవన్ నందు అన్ని గిరిజనసంఘాల నాయకులతో జిపిఎస్ సంఘం ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. ఆదివారం ఉదయం 10గంటలకు ఒంగోలు జిపిఎస్ జిల్లా అధ్యక్షులు సైదనాయక్ ఆధ్వర్యంలో జరిగే రౌండ్ టేబుల్ సమావేశానికి ప్రతి ఒక్క గిరిజనసంఘ నాయకులు, మేధావులు, టీచర్లు, కర్షకులు, ఉద్యమకారులు పాల్గొని చైతన్యయాత్ర కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని గిరిజనులకు పిలుపునిచ్చారు. ఇప్పటికే ఈ యాత్ర మూడు జిల్లాలు పూర్తిచేసుకుని నాలుగో జిల్లాలో రౌండ్ టేబుల్ కార్యక్రమ నిర్వహిస్తున్నామని గుర్తుచేశారు.

# ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో కార్డియాలజీ విభాగంలో వరల్డ్ హార్ట్ డే



**కర్నూల్ హాస్పిటల్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త :** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల కార్డియాలజీ విభాగం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 29వ తేదీ, నాడు వరల్డ్ హార్ట్ డే సందర్భంగా ప్రత్యేక అవగాహన కార్యక్రమం ఈ అధ్యక్షులుగా డాక్టర్ ప్రశాంత్ వ్యవహరించారు ఆసుపత్రి అదనపు డీఎంఈ సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా గుండె జబ్బులు మరణాలకు ప్రధాన కారణమవుతున్నాయి. వీటిని నియంత్రించడానికి ఆరోగ్యకరమైన ఆహారం, నిత్య వ్యాయామం, ధూమపానం మానడం, మద్యపానం తగ్గించడం వంటి జీవనశైలి మార్పులు చాలా అవసరం. అనంతరం కార్డియాలజీ విభాగంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.కర్నూలు వైద్య కళాశాల అదనపు డీఎంఈ ప్రిన్సిపల్, డా. చిట్టి నరసమ్మ మాట్లాడుతూ: హైపర్‌టెన్షన్, దయాబెటిస్, అధిక కొలెస్ట్రాల్, ఒత్తిడి (స్ట్రెస్) వంటివి గుండె సంబంధిత వ్యాధుల ప్రధాన కారకాలు. ముందస్తు పరీక్షల ద్వారా వీటిని సమయానికి గుర్తించి నియంత్రించవచ్చు. ప్రతి ఒక్కరూ సంవత్సరానికి కనీసం ఒకసారి గుండె ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం చాలా ముఖ్యం అని వివరించారు.కార్యక్రమంలో ఈ హాస్పిటల్ నోడల్ ఆఫీసర్, డా.శివబాల, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. కిరణ్ కుమార్, కార్డియాలజీ విభాగ వైద్యులు డా. కిరణ్ కుమార్ రెడ్డి, డా. ప్రశాంత్, డా. రాజ్ కుమార్, డా. రవి కిరణ్, పీజీలు, కార్డియాలజీ టెక్నీషియన్లు పాల్గొన్నారు.

# గూడూరులో ఘనంగా కోట్ల వర్ధంతి వేడుకలు



**గూడూరు,సెప్టెంబర్ 27,ప్రభాతవార్త :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత మాజీ ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కరరెడ్డి 24వ వర్ధంతి వేడుకలు శనివారం గూడూరులో టీడీపీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ముందుగా శ్రేణులు కోట్ల చిత్ర పటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కర్నూలు పార్లమెంట్ తెలుగుయువత కార్యదర్శి చరణ్‌కుమార్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కోట్ల హయంలో ఉమ్మడి రాష్ట్రాలు ఎంతో అభివృద్ధి చెందాయన్నారు. ఆ నేత ఆదర్శమార్గాల వైపే పయనిద్దామని పిలుపునిచ్చారు. స్థానిక టీడీపీ శ్రేణులు,కోట్ల కుటుంబ అభిమానులు అయ్యావారి నాయుడు,చెట్టుకింద నారాయణ,మాజీ వాల్మీకి సంఘం ఉపాధ్యక్షులు సంఘాల మధు,రేవుల గోవిందు,టి.నాగరాజు,గురు సోమన్న,కట్టకాటి జయ్యన్న,మినుగు కర్ణ,బొర్ల లింగన్న తదితరులు పాల్గొన్నారు.

# నెరణికి గ్రామం నుంచి దేవరగట్టుకు చేరుకున్న మాలమల్లేశ్వరస్వామి విగ్రహాలు



**ఆలూరు, సెప్టెంబరు27, ప్రభాతవార్త;** రాష్ట్రంలో ఆద్యంతం ఎంతో ఆర్భాటంగా ఎదురుచూసే దసరా బన్నీ ఉత్సవాలకు శనివారం ఆశ్వయుజ శుద్ధ పంచమి నాడు గణపతిపూజ, స్వాముల వారికి కంకణ ధారణము, నిశ్చితార్థం, ధ్వజారోహణముతో ఉత్సవాలకు అంకురార్పణ ప్రారంభమైనట్లు ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా నెరణికి గ్రామం నుంచి ఉత్సవ విగ్రహాలను దేవరగట్టు ప్రాంతానికి చేర్చారు. అనంతరం సింహాసన కట్ట వద్ద వాటిని ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించి నిశ్చితార్థం కంకణ ధారణాన్ని గావించారు. అక్టోబర్ నెల 2వ తేదీన విజయదశమి, బన్నీ, మాంగల్యధారణ, కళ్యాణోత్సవం, జైత్రయాత్ర, ముళ్లపడ, పాదాలకట్ట, రక్తపడ మీదుగా శమీ వృక్షం చేరుట, 3వ తేదీన దైవవాణి (కార్ణీకం), 4వ తేదీన పంచామృతాభిషేకం, రుద్రాభిషేకం, బండారార్చన, రథాంగ హోమం, రథ సంస్కారము, సాయంత్రం 4 గంటలకు రథోత్సవం, 5వ తేదీన గురువయ్య ఆటలు, గొలుసు తెంపుట, సాయంత్రం వసంతోత్సవం, 4 గంటలకు కంకణ విసర్జన, 6వ తేదీన శ్రీ మాల మల్లేశ్వరస్వామి విగ్రహాలు నెరణికి గ్రామానికి చేరుటతో స్వామివారి దసరా ఉత్సవాలు ముగుస్తాయని ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు తెలిపారు. కంకణధారణ నిశ్చితార్థం కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎస్ఐ దిలీప్‌కుమార్, పోలీసులు కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. నెరణికితండా, కొత్తపేట తదితర గ్రామాల భక్తులు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# తెలుగు మహిళా మండల అధ్యక్షురాలిగా గంగమ్మ



**పాములపాడు రూరల్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ మండల అనుబంధ కమిటీ తెలుగు మహిళా అధ్యక్షురాలిగా ఎర్రగూడూరు గ్రామానికి చెందిన తెలుగు గంగమ్మను పార్టీ నాయకత్వం నియమించింది. టిడిపి పార్టీలో సుదీర్ఘంగా శివశంకర్ స్వామి, గంగమ్మలు పార్టీ అవిర్భావం నుండి పార్టీ కోసం అదిష్టానం పిలుపుమేరకు అహర్నిశలు పనిచేస్తున్నారు. గతంలో శివశంకర్ స్వామికి పార్టీలో బీసీ సంఘం జిల్లా నాయకులుగా వివిధ రంగాల్లో బాధ్యతలు ఇవ్వడం జరిగింది. గంగమ్మకు తెలుగు మహిళా అధ్యక్షురాలిగా ఇవ్వడం పట్ల మాండ్ర శివానందరెడ్డికి, గౌరు వెంకటరెడ్డికి, ఎమ్మెల్యే జయసూర్యకు శివశంకర్‌స్వామి, గంగమ్మలు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ విజయానికి కృషిచేస్తామని వారు తెలిపారు.

# నాటుసారా ఊటను ధ్వంసం చేసిన ఎక్సైజ్ అధికారులు



**ఆలూరు రూరల్, సెప్టెంబరు 27,ప్రభాతవార్త :** ఆలూరు ప్రొహిబిషన్ ఎక్సైజ్‌స్టేషన్ పరిధిలోని ఆలూరు మండలంలోని అరికేర గ్రామ సమీపంలో సబ్ ఇన్‌స్పెక్టర్, సిబ్బంది, అటవీ సిబ్బంది కలిసి శనివారం దాడులు నిర్వహించి 150లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశారు. ఇందుకు సంబంధించి ఒకరిని గుర్తించి కేసు నమోదు చేశారు. దేవరగట్టు బన్నిఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రొహిబిషన్ ఎక్సైజ్ డిపార్టుమెంటు వారు దాడులను ఉధృతం చేశారు.నాటుసారా ఎక్కడైనా ఉన్నట్లయితే తగిన సమాచారాన్ని అందించాలని, వారి పేరును గోప్యంగా ఉంచుతామని అధికారులు తెలిపారు. ఈ దాడుల్లో ఇన్‌స్పెక్టర్ లలితాదేవి, ఎస్ఐలు షరీఫ్,నవీన్‌కుమార్, సిబ్బంది విజయ్, సోము, నాగరాజు, మాళవ్య, ప్రకాష్, బాలక్రిష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# ఖరీఫ్‌లో నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలి

-ఏపీ రైతు సంఘం



**పాములపాడు రూరల్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:** ఈసంవత్సరం ఖరీఫ్‌లో వరుసగా తుఫాన్‌లకు పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతాంగానికి ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలని జిల్లా ఏపీ రైతుసంఘం జిల్లా కార్యదర్శి ఏ రాజశేఖర్ డిమాండ్ చేశారు. పాములపాడు రైతుసంఘం మండల మహాసభకు జిల్లా కార్యదర్శి ఏ రాజశేఖర్, రైతుసంఘం సీనియర్ నాయకులు రామేశ్వర్‌రావు, కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సామన్నలు హాజరయ్యారు. ఈసందర్భంగా ఏ రాజశేఖర్ మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో తుఫాన్‌లకు పంటలు నీటమునిగి పూర్తిగ దెబ్బతిన్నాయని వ్యవసాయ అధికారులు పంట నష్టం అంచనావేసి ఇచ్చిన నివేదిక ప్రకారం రైతులకు పరిహారం అందించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. అలాగే రబీ సీజన్‌కు ఎరువులు, విత్తనాలు రాయితీపై ఇవ్వాలని, రైతులకు రుణమాఫీ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం నూతన మండల అధ్యక్ష కార్యదర్శులను ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కోట్ల నాగేశ్వర్‌రెడ్డి, కార్యదర్శిగా తెప్పలి వెంకటేశ్వర్‌రావుతో పాటు 15 మంది కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.

# అంగన్‌వాడీలకు దసరా సెలవులు ఉండవా..

– సెలవులు ఇస్తే తల్లిదండ్రులు పిల్లలకు అన్నం పెట్టుకోలేరా..



**కోసిగి, సెప్టెంబరు 27, ప్రభాతవార్త** అమ్మా మాకు దసరా సెలవులు ఉండవా.. అక్క వాళ్లు బడికి సెలవులు ఇచ్చారు..మరి మాకు ఎందుకు ఉండవని అంగన్‌వాడీ కేంద్రాలకు వెళ్లే పిల్లలు తమ తల్లిదండ్రులను అడుగుతుంటే సమాధానం చెప్పలేని తల్లిదండ్రులు నిర్ఘాంత పోతున్నారు.. పాఠశాలలకు ఈ నెల 22 నుండి ప్రభుత్వ సెలవులు మంజూరు చేఉసి వారి అక్కలు, అన్నయ్యలు పాఠశాలలకు వెళ్లకుండా ఇంటి దగ్గరే ఉండటంతో వారిని చూసి అంగన్‌వాడీ కేంద్రాలలో చదువుకునే వారి చెల్లెలు, తమ్ముళ్లు, మారాం చేయటం జరుగుతోంది.. పెద్ద పిల్లలకు సెలవులు ఇచ్చి అంగన్‌వాడీ కేంద్రాల్లోని పిల్లలకు సెలవులు లేకపోతే ఎటు వెళ్లలేని పరిస్థితని తల్లిదండ్రులు పేర్కొంటున్నారు.. పక్క రాష్ట్రం తెలంగాణ ప్రభుత్వం ఈ నెల 27వ తేది నుండి అక్టోబరు 4వ తేది వరకు అంగన్‌వాడీ కేంద్రాలకు సెలవులు మంజూరు చేయటంతో ఆంధ్రప్రదేశ్‌లో అంగన్‌వాడీ కేంద్రాలకు సెలవు మంజూరు చేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.. శిశు సంక్షేమ శాఖ అధికారులు, జిల్లా కలెక్టర్ స్పందించి అంగన్‌వాడీ కేంద్రాలకు దసరా సెలవులు మంజూరు చేయాలని పిల్లల తల్లిదండ్రులు, అంగన్‌వాడీ సిబ్బంది కోరుతున్నారు.. ఏదీ ఏమైనా ప్రస్తుతం ముసురు వాన వస్తుండడంతో ఎక్కడికక్కడే వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి.. పిల్లలకు జరగరానిది జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని తల్లిదండ్రులు వాపోతున్నారు.. దీన్ని గమనించి పిల్లలకు దసరా సెలవులు ఇవ్వాలని కోరుతున్నారు..

## రెవెన్యూ ఉద్యోగులకు క్రీడా సామాగ్రి కోసం రూ.1.50లక్షల చెక్కును అందజేసిన జిల్లా కలెక్టర్



**నంద్యాల,సెప్టెంబరు 27, ప్రభాతవార్త ప్రతినిధి :**
అనంతపురం జిల్లాలో నవంబరు 7, 8, 9 తేదీల్లో జరుగనున్న 7వ రాష్ట్ర రెవెన్యూ క్రీడా సాంస్కృతికోత్సవాల్లో పాల్గొనబోయే నంద్యాల జిల్లా రెవెన్యూ ఉద్యోగుల కోసం జిల్లా కలెక్టర్ రూ.1,50,000 చెక్కును ఎపి ఆర్ఎస్ఏ నంద్యాల జిల్లా కార్యవర్గానికి అందజేశారు. రెవెన్యూ సిబ్బంది క్రీడలకు అవసరమైన మెటీరియల్, స్పోర్ట్స్ కిట్ల కొనుగోలు, ఇతర ఏర్పాట్లకోసం ఈ ఆర్థికసాయం అంద జేయడం పట్ల జిల్లా రెవెన్యూ కుటుంబసభ్యులందరు కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా జాయింటు కలెక్టర్ సి.విష్ణుచరణ్, జిల్లా రెవెన్యూ అధికారిరామునాయక్, కలెక్టరేట్ పరిపాలనాధికారి సుభాకర్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.అలాగే జిల్లాలోని రెవెన్యూ ఉద్యోగులు ముఖ్యంగ అసక్తి కలిగిన సిబ్బంది తమ వివరాలను నమోదు చేసుకుని ఈ క్రీడల్లో పాల్గొనడానికి సమాయత్తం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎపిఆర్ఎస్ఏ జిల్లా అద్యక్షులు కామేశ్వరరెడ్డి, ఎజిజెఏసి జిల్లా చైర్మన్, ఎపిఆర్ఎస్ఏ జిల్లా కార్యదర్శి రామచంద్రరావు, ఎపిఆర్ఎస్ఏ రాష్ట్ర కార్యదర్శి శూలంవిజయశేఖర్, జిల్లా సహాయ అధ్యక్షులు పత్తిసత్యశ్రీనివాసులు, జిల్లా కోశాధికారి నాగరాజు, కలెక్టరేట్ యూనిట్‌కార్యదర్శి రామసంజీవరావు, గౌరవ సలహాదారులు రవీంద్రప్రసాద్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# దుర్గామాత అశీస్సులు అందరిపై ఉండాలి

- దుర్గామాతను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన బీసీ రాజారెడ్డి
- ఎస్కేఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో కూరగాయాల మార్కెట్ నందు కొలువుదీరిన దుర్గామాత
- ఘనంగా దేవిశరన్నవరాత్రి మహోత్సవాలు
- లక్ష్మీదేవి అలంకరణలో దర్శనమిచ్చిన దుర్గామాత

**బనాగానపల్లె, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:**
దుర్గామాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి అన్నారు. దసరా పండుగ సందర్భంగా పట్టణ కూరగాయల మార్కెట్ నందు ఎస్కేఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో దుర్గామాత విగ్రహాన్ని ఏర్పాటు చేసి దేవిశరన్నవరాత్రుల ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. కూరగాయల శేఖర్ ఆహ్వానం మేరకు బీసీ రాజారెడ్డి శరన్నవరాత్రుల ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. దుర్గామాతను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. దుర్గామాత లక్ష్మీదేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ముందుగా కూరగాయాల మార్కెట్‌వద్దకు చేరుకున్న బీసీ రాజారెడ్డికి ఎస్కేఆర్ బ్రదర్స్ ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయన అమ్మవారిని



దర్శించుకున్నారు. ఈసందర్భంగా బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ దసరా పండుగ సందర్భంగా ఎస్కేఆర్ బ్రదర్స్ కూరగాయాల మార్కెట్‌నందు దుర్గామాతను కొలువుదీర్చి ఘనంగా ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. దుర్గామాత ఆశీస్సులతో బనగానపల్లె ప్రజలు, రైతులు, వ్యాపారులు, ప్రభుత్వ, ప్రైవేట్ అధికారులు అందరు సుఖసంతోషాలతో ఉండాలని ఆయన అకాంక్షించారు. ఈకార్య క్రమంలో ఎస్కేఆర్ బ్రదర్స్ రవిచంద్ర, సత్య,ప్రసాద్, రాజు, గంగరాజు, గౌడ్‌లు పాల్గొన్నారు.

## రాజకీయకక్షలతోనే కూటమిపాలన

**- మాజీ ఎంఎల్ఏ గంగులబ్రిజేంద్రారెడ్డి**

**చాగలమర్రి, సెప్టెంబరు 27, ప్రభాతవార్త :**



కూటమిప్రభుత్వ పాలన అంతా రాజకీయకక్షలతోనే సాగుతుందని ఆళ్లగడ్డ మాజీ శాసనసభ్యులు గంగులబ్రిజేంద్రారెడ్డి పేర్కొన్నారు. శనివారం చాగలమర్రిలోని సుహాసినిరెడ్డి ఫంక్షన్‌హాలులో మండలంలోని చింతలచెరువు గ్రామానికి చెందిన వైకాపా నాయకులు హనుమంతరెడ్డి కొడుకు వివాహ శుభకార్యంలో పాల్గొని వధూవరునలు ఆశీర్వదించారు.ఆయన మాట్లాడుతూ గత వైకాపా ఐదేండ్ల పాలనలో ఎవరిని రాజకీయ దురుద్దేశంతో వేధించలేదని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వంలో రెడ్‌బుక్ అంటూ బెదిరించడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. నిన్న అసెంబ్లీలో బాలక్రిష్ణ మాటలపై ఆయన ఘాటుగా స్పందించారు. ఒకప్రతిపక్షనాయకుడి హోదాలో ఉన్న మాజీ ఉపముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని సైకో వాడు అనడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. అసెంబ్లీలో శాసనసభ్యులు హుందాగా మాట్లాడాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వీరభద్రుడు, మండల కన్వీనర్ కుమార్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి పత్తినారాయణ, చక్రంబీడి అధినేత ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి ముల్లషబ్బీర్ అహమ్మద్, మేజర్‌గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ మొహమ్మద్ సోహెల్, రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి చుండూరువెంకటరమణ, మాజీ జెడ్‌పిటిసి సభ్యులు రామ గురివిరెడ్డి, మండల యూత్ అధ్యక్షులు వార్డుమెంబర్ పెయింటర్ షరీఫ్,శేషు,రమేష్, కాదర్‌బాష, ఎంపిటిసి లక్ష్మిరెడ్డి, పెద్దదస్తగిరి, సుబ్బారెడ్డి వంగల రమణారెడ్డి, పెద్దరాముడు, రమణారెడ్డి, యూధులమల్లారెడ్డి, బాలబుజ్జి, పాల్గొన్నరు

# నిరుద్యోగ యువతకు జాబ్‌మేళ ద్వారా ఉపాధి..

: టీడీపి ఇంచార్జ్ రాఘవేంద్రరెడ్డి నేతృత్వంలో కోసిగిలో జాబ్‌మేళా.. : 60కి పైగా వివిధ కంపెనీలు రాగా..925మంది నిరుద్యోగులు హాజరు.. : 451 మంది ఎంపిక..126 మందికి కంపెనీలలో ఆఫర్ లెటర్లు పంపిణి. : మిగతా వారికి ఈ మెయిల్ ద్వారా ఆఫర్ లెటర్లు.. : ముగిసిన జాబ్‌మేళా ఉత్సవం..



**కోసిగి, సెప్టెంబరు 27, ప్రభాతవార్త :**
చదువుకున్న నిరుద్యోగ యువతకు జాబ్‌మేళా ద్వారా ఉపాధి కల్పించడం జరుగుతుందని, దీంతో యువతకు వివిధ కంపెనీలలో ఉద్యోగాలు వస్తాయని, ఈలాంటి కోసిగి ప్రాంతంలో ఈ జాబ్‌మేళా నిర్వహించేందుకు ముందుకు వచ్చిన వివిధ కంపెనీల యాజమాన్యాలకు ప్రత్యేక ధన్యవాదాలని మంత్రాలయం నియోజకవర్గ టీడీపి ఇంచార్జ్ రాఘవేంద్రరెడ్డి అన్నారు.. శనివారం కోసిగిలోని మౌంట్‌కార్మెల్ ఇంగ్లీషు మీడియం పాఠశాల ఆవరణంలో రాష్ట్రంలోని 65 కంపెనీలో అవసరమైన ఉద్యోగాలకు సంబందించి జాబ్‌మేళాను నిర్వహించారు.. జాబ్‌మేళా నిర్వహకులు అయ్యప్పశర్మ ద్వారా ఏర్పాటు చేసిన ఈ కంపెనీలలో అర్హత కలవారికి ఉద్యోగాలు లభించేలా ఈ జాబ్‌మేళాను ఏర్పాటు చేయడం జరిగింది.. ఈ సందర్భంగా రాఘవేంద్రరెడ్డి కుటుంబం నేతృత్వంలో నిర్వహిస్తున్న ఈ జాబ్‌మేళాకు సంబందించి ముందుగా మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లలర్పించారు.. అనంతరం జ్యోతి ప్రజ్వాలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు..జక్కనగేని వెంకటేశ్వర్లు ద్వారా నిర్వహించబడిన ఈ కార్యక్రమంలో ఇంచార్జీ రాఘవేంద్రరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో టీచర్లు, పోలీసులు, ఇతర సంస్థలకు సంబందించి సుమారు 4 లక్షల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు వచ్చాయన్నారు..ఇందులో భాగంగానే కోసిగి ప్రాంతంలో ఒక జాబ్‌మేళాను ఏర్పాటు చేస్తే బాగుంటుందని భావించి నిర్వహకులు అయ్యప్పశర్మతో చర్చించినట్లు తెలిపారు..అమరావతిలో ఉన్న ఈయనతో ఈ విషయాన్ని ప్రస్తావించగ వెంటనే ఒప్పుకోవడం జరిగిందని, ఈ జాబ్‌మేళకు వేదికను మౌంట్‌కార్మెల్ పాఠశాలలో జరిపేందుకు పాఠశాల యాజమాన్యం సంతోషంగా అంగీకరించడం జరిగిందన్నారు..తనకు ఇంతటి మహాభాగ్యాన్ని కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు రుణపడి ఉంటానన్నారు..తాను తన కంఠంలో ప్రాణం ఉన్నంత వరకు టీడీపీలోనే కొనసాగుతూ పార్టీకి సేవలను అందిస్తానన్నారు.. అనంతరం జాబ్‌మేళ నిర్వహకులు అయ్యప్ప శర్మ మాట్లాడుతూ ఈ జాబ్‌మేళలో సుమారు 60కి పైగానే వివిధ కంపెనీలు పాల్గొన్నాయని, ఇందులో 925 మంది వివిధ శాఖలకు సంబందించిన అభ్యర్థులు హాజరు కాగా వారిలో 451 మంది అభ్యర్థులను ఎంపిక చేయడం జరిగిందన్నారు.. అలాగే 126 మందికి వివిధ కంపెనీలలో ఆఫర్ లెటర్ అందించడం జరిగిందని, ఇంకా మిగిలిన వారికి వారి సర్టిఫికెట్లను పరిశీలించి వారికి ఈ మెయిల్ ద్వారా ఆఫర్ లెటర్లను పంపించడం జరుగుతుందన్నారు.. ఈ కార్యక్రమంలో మౌంట్‌కార్మెల్ పాఠశాల నిర్వహకులు జాన్సన్‌జోజి, నాయకులు రామకృష్ణరెడ్డి, రాకేష్‌రెడ్డి, రాజారెడ్డి, టీడీపీ మండల అధ్యక్షులు పల్లెపాడు రామిరెడ్డి, సీనియర్ నాయకులు ముత్తారెడ్డి, సింగల్‌విండో అధ్యక్షులు నాడిగేని అయ్యన్న, మార్కెట్‌యార్డు చైర్మన్ చింతలగేని నర్సారెడ్డి, మాజీ జెడ్‌పిటిసీలు తోవి రామకృష్ణ, జక్కనగేని వెంకటేశ్వర్లు, మాలపల్లి లక్ష్మయ్య, వక్రాణి వెంకటేశ్వర్లు, మాణిక్యరాజు, గోపల్‌రెడ్డి, బసలదొడ్డి ఈరన్న, జ్ఞానేష్, తహశీల్దార్ వేణుగోపాల్, సిఐ మంజునాథ్, వ్యవసాయాధికారి వరప్రసాద్, సంజీవగేని ఈరన్న, షోరూమ్‌వీరేష్, సొట్టయ్య, చికెన్‌గౌస్, పాల్గొన్నారు..

## శ్రీశైలంకు వరాలు కురిపించనున్న.. ప్రదానమంత్రి

: డిఐజిని కలిసి జిల్లా బిజేపి అద్యక్షులు అబిరుచి మదు



**నంద్యాల, సెప్టెంబరు 27, ప్రభాతవార్తప్రతినిధి**
కర్నూలు రేజ్‌డిఐజిని నంద్యాల జిల్లా బిజేపి అద్యక్షులు అబిరుచి మదు శనివారము కలిశారు. ప్రదా మోడీ వచ్చే నెల కర్నూలు నంద్యాల జిల్లా పర్యటన సందర్భముగా డిఐజిని కలిసి రాజకీయ పరిస్థితులు వివరించారు. ఈ సందర్భముగా అయన పోన్‌లో మీడియితో మాట్లాడుతూ దేశ ప్రదాని నరేంద్రమోడీ అక్టోబరు 16న కర్నూలు నంద్యాల జిల్లాలో పర్యటిస్తున్నారని చెప్పారు. కర్నూల్లో ప్రదానితో కలిసి కూటమి నేతలు రోడ్ షో నిర్వహిస్తారని చెప్పారు. అనంతరము శ్రీశైలం మల్లన్నను దర్శించుకుని పలు అబివృద్ధి పనులకు శ్రీకారము చుట్టనున్నారు ప్రదాని శ్రీశైలంకు వరాలు జల్లులు కురిపించనున్నారు.

## స్మార్ట్ కార్డులతో రేషన్.. అక్రమాలకు అడ్డుకట్ట..

**కోసిగి, సెప్టెంబరు 27, ప్రభాతవార్త :**



రేషన్ బియ్యం పక్కదారి మళ్లకుండా ఒకరి రేషన్‌కార్డు మరొకరికి వెళ్లకుండా ఉండేందుకు కూటమి ప్రభుత్వం స్మార్ట్ కార్డులను మంజూరు చేయడం జరిగిందని మంత్రాలయం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ రాఘవేంద్రరెడ్డి అన్నారు.. ప్రభుత్వం కార్డుదారులకు మంజూరు చేసిన స్మార్ట్‌కార్డులను తహశీల్దార్ వేణుగోపాల్ అధ్యక్షతన ఇంచార్జ్ రాఘవేంద్రరెడ్డి వినియోగదారులకు అందించారు.. ఈ సందర్భంగా రాఘవేంద్రరెడ్డి మాట్లాడుతూ రేషన్ సరఫరాలో అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు ప్రజలకు మరింత సౌకర్యవంతంగా సరుకులు అందించేందుకు గానూ, పాత బియ్యం కార్డుల స్థానంలో ఈ స్మార్ట్ కార్డులను కూటమి ప్రభుత్వం అందించడం జరుగుతుందన్నారు..గత వైసిపి ప్రభుత్వంలో పేద ప్రజలకు చెందాల్సిన రేషన్ సరుకులు పక్కదారి పట్టి విదేశాలకు సైతం ఎగుమతి అయ్యాయని ఇందు కోసం పేదల బియ్యం వారికే దక్కెలా ఆధునిక విధానంలో స్మార్ట్‌కార్టును ప్రవేశ పెట్టిందన్నారు.. ఈ స్మార్ట్ కార్డు ద్వారా క్యూఆర్ కోడ్‌తో ఈ పద్దతి కొనసాగు తుందన్నారు.. అనంతరం తహశీల్దార్ వేణుగోపాల్ మాట్లాడుతూ పాత రేషన్ కార్డు ఉన్న వారు వారితో పాటు కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారికి ఉచితంగా ఈ స్మార్ట్ కార్డులను అందించడం జరుగుతుందన్నారు.. ఈ కార్యక్రమంలో కోసిగి మండల టీడీపీ అధ్యక్షులు పల్లెపాడు రామిరెడ్డి, సీనియర్ నాయకులు ముత్తారెడ్డి, మాజీ జెడ్‌పిటిసి జక్కనగేని వెంకటేశ్వర్లు, సింగల్‌విండో అధ్యక్షులు నాడుగేని అయ్యన్న, మార్కెట్ యార్డు చైర్మన్ చింతలగేని నర్సా రెడ్డి, విఆర్‌వోలు రామాంజినేయులు, హనుమంతు, పాల్గొన్నారు..

## కాత్యాయనీదేవిగా వాసవీ కన్యకా పరమేశ్వరి

**గడివేముల, సెప్టెంబరు 27, ప్రభాతవార్త;**



మండలకేంద్రమైన గడివేములలోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారిశాలలో శనివారంనాడు శ్రీమత్ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారు కాత్యాయినీ దేవిగా దర్శనమిచ్చారు. కాత్యాయనీదేవి రూపంలో ఉన్న శ్రీమత్ వాసవీ కన్యకా పరమేశ్వరి మాతకు కుంకుమార్చన, మృత్యుంజయ హోమం నిర్వహించారు. ఆలయ అర్చకులు వసంతలక్ష్మి మాట్లాడుతూ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారిని ఆశ్వయుజ శుద్ధ పంచమి అనురాధ నక్షత్రంలో శనివారం రోజున శ్రీ కాత్యాయనీదేవిగా అలంకరించడం జరిగిందని, పూర్వం కత అనే మహర్షికిదేవి ఉపాసన వల్ల ఒక కుమారుడు జన్మించాడు. అతడికి కాత్య అనే పేరు పెట్టి అల్లారుముద్దుగా పెంచుకోసాగిన తరుణంలో తపశ్శక్తి సంపన్నుడు కావాలన్న కాంక్ష అతనిలో పెరిగింది. జగన్మాతనే పుత్రికగా పొందాలని తన కోరికను బయట పెట్టిన తరుణంలో అమ్మవారు కాత్యాయునుడి పుత్రికగా జన్మించింది. దీంతో ఆమెకు కాత్యాయనీదేవి అని పేరు వచ్చింది. మహిషాసురుని అంతమొందించిన తరువాత ముక్కోటి దేవతలు మరియు త్రిమూర్తుల తేజస్సుల అంశతో కాత్యాయనీదేవికి శక్తిని ప్రసాదించి లోకకళ్యాణం కావించారన్నారు. నాటి నుంచి కాత్యాయనీదేవి భక్తుల పాలిట కల్పవల్లిగా చతుర్విధ పురుషార్థాలు భక్తులకు ప్రసాదించే వరప్రదాయనిగా వర్ధిల్లిందనీ, తమ కోరికలు సిద్ధించేందుకు జగన్మాత ఆశీస్సుల కోసం మహిళలు ప్రత్యేకంగా కాత్యాయనీ వ్రతం ఆచరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బొంతల మధుసూదనగుప్తా, కమిటీ సభ్యులు, ఆర్యవైశ్య సోదర, సోదరీమణులు పాల్గొన్నారు.

## ఎడతెరిపిలేని వర్షాలు

- పొంగి పొర్లుతున్న వాగులు వంకలు
- స్థంభించిన రాకపోకలు
- దెబ్బతిన్న మొక్కజొన్న పంట

**రుద్రవరం, సెప్టెంబరు 27, ప్రభాతవార్త :**
మండలంలోని పలు గ్రామాల్లో మూడురోజుల నుంచి ఎడతెరిపి లేకుండ వర్షాలు కురుస్తుండటంతో మొక్కజొన్న పంట దెబ్బతినడంతో రైతులు లబోదిబోమంటున్నారు. శనివారం అధికవర్షం కురియడంతో నంద్యాల నుంచి రుద్రవరంనకు రాకపోకలు స్థంభించాయి. వర్షాలతో వాగులు, వంకలు పొంగడంతో ప్రజలు ఎక్కడికైనా ప్రయాణం సాగించాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవలసిన పరిస్థితి ఏర్పడింది. ఇలా వర్షాలు పడుతుండటంతో చేతికి వచ్చిన మొక్కజొన్నపంట దెబ్బతింటుందని రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం దెబ్బతిన్న మొక్కజొన్న రైతులను ఆదుకుని పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని పలు గ్రామాల్లోని రైతులు కోరుతున్నారు. వాగులు, దాటేందుకు ప్రయాణించే ప్రయాణికులను అటు శిరువెళ్ల ఇటు రుద్రవరం పోలీసులు వెనక్కు పంపి ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు.



## హంద్రీకి గాజులదిన్నె ప్రాజెక్టు నీరు విడుదల

: శనివారం 18వేల క్యూ.సె. - 4,5,గేట్లు ఎత్తి వేసి 18వేల క్యూసెక్కుల నీరు విడుదల

**గోనెగండ్ల, సెప్టెంబరు 27, ప్రభాతవార్త :**
గాజులదిన్నె ప్రాజెక్టు ఎగువ ప్రాంతాలలో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షంతో జీడీపీకి వరద నీరు వచ్చి చేరుతుంది.దీంతో శనివారం ఉదయం 4, 5, గేట్లను ఎత్తి 18 వేల క్యూసెక్కుల నీటిని హంద్రీనదికి విడుదల చేశారు.అయితే ఎగువ ప్రాంతాల నుంచి 20వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో రావడంతో ఉదయం పది గంటలకు రెండు గేట్లు ద్వార 18 వేల క్యూసెక్కులను నీటిని హంద్రీనదికి విడుదల చేసినట్లు జీడీపీ ఏఈ మహమ్మద్ ఆలీ తెలిపారు. ప్రాజెక్టు ఎగువ ప్రాంతాలైన మద్దికేర, తుగ్గలి, పత్తికొండ, దేవనకొండ,ఆస్పరి,ప్రాంతాలలో శుక్రవారం తెల్లవారుజాము నుంచి శనివారం ఉదయం వరకు భారీ వర్షాలు కురియడంతో వరద నీరు వచ్చి జీడీపీని చేరింది.రబీ సీజన్‌లో జీడీపీ ఆయకట్టు రైతులకు నీటి ఇబ్బంది లేకుండా ఉంటుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేశారు.అలాగే వచ్చే వేసవిలో ప్రాజెక్టు తాగునీటి పథకాలకు నీటి ఇబ్బంది ఉండదని తెలుస్తుంది.



## గజలక్ష్మిదేవిగా అమ్మవారు

**చాగలమర్రి, సెప్టెంబరు 27, ప్రభాతవార్త :**
మండలంలోని ముత్యాలాడు గ్రామలో శనివారం మూలవిరాట్ శ్రీవాసవీకన్యకాపరమేశ్వరిదేవిని గజలక్ష్మిగా అలంకరించారు. ఈ సందర్భంగా ఉభయదారులు ముడియం మాధవనరసిం, ధర్మపత్ని అంబిక ఆధ్వర్యంలో వేదపండితులు ప్రత్యేపూజలు, హోమం,తోటోత్సవం జరిపించి అమ్మవారిని అలంకరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యకమిటీ సభ్యులు, ఆర్యవైశ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలను అప్రమత్తం చేసిన తహసీల్దార్

- భారీ వర్షానికి ఉధృతంగా ప్రవహించిన వంక
- జేసీబీ సాయంతో ముళ్లకంలప తొలగింపు
- స్తంభించిన రాకపోకలు

**మంత్రాలయం, సెప్టెంబరు27, ప్రభాతవార్త;**
మంత్రాలయం మండలంలో శుక్రవారం రాత్రి భారీ వర్షం కురిసింది. సుమారు ఒక సెంటీ మీటర్ వర్షం కురిసినట్లు అధికారులు తెలిపారు. ఈ భారీ వర్షానికి మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న వాగులు, వంకలు పొంగి పొర్లాయి. ముఖ్యంగా మండలంలోని మాలపల్లి, కంబలదిన్నె గ్రామాల మధ్య ఉన్న వంక ఉదృతంగా ప్రవహించింది. వంకపై నుంచి వర్షపునీరు ఉదృతంగా ప్రవహించడంతో మాలపల్లి నుంచి



ఎమ్మిగనూరుకు రాకపోకలు స్తంభించాయి. ఆటోలు, బస్‌లు, స్కూటర్‌లు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. ప్రయాణికులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సమాచారం తెలుసుకున్న తహసీల్దార్ రమాదేవి ఉదృతంగా ప్రవహిస్తున్న వంకను పరిశీలించారు. వంకలో ఉన్న ముళ్ల కంపలను జేసీబీ సాయంతో తొలగించారు. ప్రజలు ఎవరూ కూడా వంక సమీపంలోకి వెళ్లరాదంటూ హెచ్చరికలు జారీ చేశారు. ఎప్పటికప్పుడు పరిస్థితిని గమనించాలని ఆర్ఐ జనార్ధన్, వీఆర్వో ప్రభాకర్‌లను ఆదేశించారు. రైతులు కూడా వంక ప్రవాహం తగ్గేవరకు పొలాలకు వెళ్లరాదన్నారు.

## కాత్యాయని అలంకారంలో శ్రీచౌడేశ్వరీ మాత

**బనగానపల్లె, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:**



మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీచౌడేశ్వరీ అమ్మవారి దేవ స్థానం నందు దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా 6వ రోజు ఉదయాన్నే సుప్రభాత సేవతో అమ్మ వారిని మేలుకోల్పి ప్రాతకాలది విశేషపూజ అష్టఐశ్వర్య మహామంగళ నీరాజనం తీంర్థప్రసాద వినియోగం చేయడం జరిగింది. యాగశాల నందు ఆలయ అర్చక వేదపండితులు చండీపారాయణం, వేద పారాయణం, అవాహిత పూజలు చేయడం జరిగింది. 6వ రోజు అమ్మవారు కాత్యాయని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం ప్రాకార రథోత్సవం నిర్వహించడం జరిగింది. భక్తులకు ఎటువంటి ఇబ్బం దులు లేకుండా ఆలయ అసిస్టెంట్ కమిషనర్ నల్లకాల్వ శ్రీనివాస్ రెడ్డి, ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పివి కుమార్‌రెడ్డిలు పర్యవేక్షించారు.

## శ్రీవాసవీమాతకు ప్రత్యేక పూజలుచేసిన మాజీ ఎమ్మెల్యే



**బనగానపల్లె, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:**
బనగానపల్లె పట్టణం కొండపేటలో శ్రీవాసవీమాత కన్యకాపరమేశ్వరీ ఆలయంలో దసరా పండుగ సందర్భంగా నిర్వహిస్తున్న దేవిశరన్నవరాత్రి ఉత్సవాలకు మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు కాటసాని ప్రసాద్‌రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం వాసవీమాత తులాభారంలో పాల్గొన్నారు. ఆర్యవైశ్య సంఘం నేతలు వారికి అమ్మవారి చిత్రపటం ప్రసాదాన్ని అందజేశారు.ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో కాటసాని బ్రదర్స్‌ను ఘనంగా సన్మానించారు. ఆర్యవైశ్యసోదరులు, మహిళలు పాల్గొన్నారు.